అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITOR
7702866885
9059324231
అక్షర విజేత
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
సబ్ ఎడిటర్లు కావలెను.
ప్రారంభమైన అనతి కాలంలోనే తెలుగు రాష్ట్రాల ప్రజల అభిమానాన్ని చూరగొంటూ తెలుగు మీడియా రంగంలో దూసుకుపోతున్న విజేత తెలుగు జాతీయ దినపత్రికకు సెంట్రల్ డెస్క్ జిల్లా టాబ్లాయిడ్‌లలో పని చేయుటకు సబ్ ఎడిటర్లు కావలెను.
ఎడిటింగ్ నైపుణ్యంతో పాటు ఆకర్షణీయంగా పేజినేషన్ చేయగలగాలి. కోరుకున్న వారికి వర్క్ ఫ్రం హోమ్ కల్పించబడును.
సంప్రదించుటకు : 7702866885, 9059324231


సంపుటి : 04 సంచిక : 281 హైదరాబాద్ సంపాదకులు బి.అనిల్ కుమార్ 11-నవంబర్ 2024 హైదరాబాద్ పేజీలు : 16 వెల రూ.6/



# 2 వేల మంది నిరుద్యోగులకు నైపుణ్య శిక్షణ ఇచ్చి ఉద్యోగాలు

**హైదరాబాద్ :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన సొంత జిల్లా అయిన మహబూబ్‌నగర్‌లో ఆదివారం పర్యటించారు. శ్రీకురుమూర్తి స్వామివారి బ్రహ్మోత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. 'పేదల తిరుపతిగా కురుమూర్తి స్వామి ఆలయం ప్రసిద్ధి పొందింది. తెలంగాణ నుంచే కాకుండా కర్ణాటక నుంచి కూడా భక్తులు ఇక్కడకు వచ్చి మొక్కులు తీర్చుకుంటారు. భక్తుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రూ.110 కోట్లతో ఘాట్ రోడ్, ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి శ్రీకారం చుట్టాం. దేవాలయ అభివృద్ధి కార్యక్రమాలకు అంచనాలు రూపొందించి నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశిస్తున్నా' అని అన్నారు.

వివరాలు 2లో



ఆ పదవులు పొందిన వారికి

# శుభాకాంక్షలు చెప్పిన సీఎం చంద్రబాబు..

అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నామినేటెడ్ పదవులు పొందిన 59 మందికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు వారికి దిశానిర్దేశం చేశారు. పదవులను బాధ్యతగా భావించి ప్రజల కోసం పనిచేయాలని ఆయన వారికి సూచించారు. పోరాటం, కష్టం, త్యాగం, పనితీరు, విధేయత, క్రమశిక్షణ ఆధారంగా పదవులు ఇచ్చినట్లు తెలిపారు.వైసీపీ హయాంలో వేధింపులకు గురైన పార్టీ నేతలు, కార్యకర్తలు, మహిళలు, యువతకు అవకాశం కల్పించినట్లు సీఎం చంద్రబాబు తెలిపారు.

వివరాలు 2లో

# ముగిసిన జస్టిస్ డీవై చంద్రచూడ్ పదవీకాలం..



ఢిల్లీ: భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ డీవై చంద్రచూడ్ పదవీకాలం నేటితో ముగిసింది. సీజేఐగా ఆయన ఇవాళ పదవీ విరమణ చేశారు. డీవై చంద్రచూడ్ 2022 నవంబరు 9న సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు స్వీకరించారు. అయోధ్య రామ మందిర వివాదం, ఆర్టికల్ 370, బుల్డోజర్ చర్యలు, స్వలింగ సంపర్కుల వివాహం, ఎన్నికల బాండ్లు, ప్రైవేట్ ఆస్తి వివాదం వంటి అత్యంత కీలకమైన అంశాలపై తన పదవీకాలంలో తీర్పులు ఇచ్చారు. ఆయన సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా 2016లో నియమితులయ్యారు.

2లో



రేపు హైదరాబాద్ లో

# వాటర్ బంద్..

**హైదరాబాద్:** రేపు నగరంలోని పలు ఏరియాల్లో నీటి సరఫరా ఉండదు. వాటర్ పైప్‌లైన్ మరమ్మతుల దృష్ట్యా సోమవారం ఉదయం ఆరు గంటల నుంచి మంగళవారం ఉదయం ఆరు వరకు వాటర్ సప్లై నిలిపివేస్తున్నారు.

ఉన్న వాటికే కాదు..

# పాత వాటికీ పాతర వేశారు:



హనుమకొండ: బీసీల ఓట్ల కోసం కులగణన పేరుతో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త నాటకానికి తెరతీసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఏడాది కిందట కామారెడ్డిలో కాంగ్రెస్ పార్టీ బీసీ డిక్లరేషన్ ప్రకటించిందని, కానీ ఇప్పటివరకూ ఎందుకు అమలు చేయలేదని కేటీఆర్ ప్రశ్నించారు.

2లో

# ధాన్యం కొనుగోళ్లు ఎప్పుడో?

- ధారూరు: గతేడాదియాసంగిలో ధారూరులో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రం
- ధారూరులో అధికారుల తీరుపై అధికార పార్టీ నాయకుల విస్మయం
- ప్రభుత్వాన్ని బద్నాం చేస్తున్నారంటూ ఆవేదన

**ధారూరు, నవంబరు 10 :** మండల కేంద్రంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయకపోవడంపై అధికార పార్టీ నాయకులతో పాటు, రైతులు సంబంధిత అధికారులపై తీవ్రంగా మండిపడుతున్నారు.

2లో



# ముగిసిన జస్టిస్ డీవై చంద్రచూడ్ పదవీకాలం..

ఢిల్లీ: భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ డీవై చంద్రచూడ్ పదవీకాలం నేటితో ముగిసింది. సీజేఐగా ఆయన ఇవాళ పదవీ విరమణ చేశారు. డీవై చంద్రచూడ్ 2022 నవంబరు 9న సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు స్వీకరించారు. అయోధ్య రామ మందిర వివాదం, ఆర్టికల్ 370, బుల్డోజర్ చర్యలు, స్వలింగ సంపర్కుల వివాహం, ఎన్నికల బాండ్లు, ప్రైవేట్ ఆస్తి వివాదం వంటి అత్యంత కీలకమైన అంశాలపై తన పదవీకాలంలో తీర్పులు ఇచ్చారు. ఆయన సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా 2016లో నియమితులయ్యారు. జస్టిస్ డీవై చంద్రచూడ్ తండ్రికి తగ్గ తనయుడిగా పేరుపొందారు. చంద్రచూడ్ తండ్రి యశ్వంత్ విష్ణు చంద్రచూడ్ (వైవీ చంద్రచూడ్) గతంలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా వ్యవహరించారు. దేశ చరిత్రలో ఇప్పటివరకు అత్యధిక కాలం సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ గా పనిచేసింది వైవీ చంద్రచూడ్ ఒక్కరే. ఆయన వారసుడిగా న్యాయ వ్యవస్థలోకి అడుగుపెట్టిన డీవై చంద్రచూడ్, అంచెలంచెలుగా ఎదిగారు. సీజేఐ పదవికి డీవై చంద్రచూడ్ వన్నె తెచ్చారు.

## 2 వేల మంది నిరుద్యోగులకు నైపుణ్య శిక్షణ ఇచ్చి ఉద్యోగాలు : సీఎం రేవంత్

**హైదరాబాద్ :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన సొంత జిల్లా అయిన మహబూబ్‌నగర్‌లో ఆదివారం పర్యటించారు. శ్రీకురుమూర్తి స్వామివారి బ్రహ్మోత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. 'పేదల తిరుపతిగా కురుమూర్తి స్వామి ఆలయం ప్రసిద్ధి పొందింది. తెలంగాణ నుంచే కాకుండా కర్ణాటక నుంచి కూడా భక్తులు ఇక్కడకు వచ్చి మొక్కులు తీర్చుకుంటారు. భక్తుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రూ.110 కోట్లతో ఘాట్ రోడ్, ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి శ్రీకారం చుట్టాం. దేవాలయ అభివృద్ధి కార్యక్రమాలకు అంచనాలు రూపొందించి నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశిస్తున్నా' అని అన్నారు. గత పాలకుల నిర్లక్ష్యం కారణంగానే పాలమూరు వలసల జిల్లాగా మారిందని మండిపడ్డారు.'ఈ జిల్లా బిడ్డగా సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేయకపోతే నన్ను చరిత్ర క్షమించదు. నాపై కోపం ఉంటే రాజకీయంగా నాపై కక్ష సాధించండి తప్ప ప్రాజెక్టులను అడ్డుకోవద్దు%ా% జిల్లా అభివృద్ధిని అడ్డుకోవద్దు. అలా చేస్తే పాలమూరు జిల్లా ప్రజలు మిమ్మల్ని క్షమించరు.. మీరు చరిత్ర హీనులుగా మిగిలిపోక తప్పదు. నేను ఎక్కడ ఉన్నా.. ఈ జిల్లా అభివృద్ధిని కాంక్షించేవాడినే. జిల్లాలో అమర్ రాజా బ్యాటరీస్ కంపెనీలో 2 వేల మంది స్థానిక నిరుద్యోగులకు నైపుణ్య శిక్షణ ఇచ్చి ఉద్యోగాలు ఇవ్వడానికి అంగీకరించారు. ఈ ప్రాంతంలో ఏ కంపెనీలు వచ్చినా ఈ ప్రాంత నిరుద్యోగులకు శిక్షణ ఇచ్చి ఉద్యోగాలు ఇప్పించే బాధ్యత మాది. జిల్లాలో గ్రామ గ్రామానికి, తండాలకు బీటీ రోడ్లు వేసే బాధ్యత మాది. ఆ దిశగా చర్యలు తీసుకోవాలి' అని జిల్లా కలెక్టర్స్‌కు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు కల్పించి జిల్లాను అభివృద్ధి పథంలో ముందుకు నడిపించుకుందామని పిలుపునిచ్చారు. కాళ్లల్లో కట్టెలు పెట్టి, కుట్రలు చేసి ఎవరైనా అభివృద్ధిని అడ్డుకోవాలని చూస్తే పాలమూరు బిడ్డలు క్షమించరని హెచ్చరించారు.

## ఉన్న వాటికే కాదు.. పాత వాటికీ పాతర వేశారు: కేటీఆర్..

హనుమకొండ: బీసీల ఓట్ల కోసం కులగణన పేరుతో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త నాటకానికి తెరతీసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఏడాది కిందట కామారెడ్డిలో కాంగ్రెస్ పార్టీ బీసీ డిక్లరేషన్ ప్రకటించిందని, కానీ ఇప్పటివరకూ ఎందుకు అమలు చేయలేదని కేటీఆర్ ప్రశ్నించారు. వెనుకబడిన వర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వం వెన్నుపోటు పొడిచిందని ఆయన మండిపడ్డారు. హనుమకొండ బీఆర్ఎస్ కార్యాలయంలో పార్టీ శ్రేణులతో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర విమర్శలు గుప్పించారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ.. " బీసీల ఓట్ల కోసం కులగణన అనే కొత్త జపాన్ని సీఎం రేవంత్ రెడ్డి ఎత్తుకున్నారు. కులగణన కోసం వెళ్తున్న అధికారులను ప్రజలు నిలదీస్తున్నారు. ఆరు గ్యారెంటీలు ఏమయ్యాయని ప్రశ్నిస్తున్నారు. మహారాష్ట్ర ఎన్నికల్లో లబ్ధి పొందేందుకే తెలంగాణలో బీసీ కులగణన చేస్తున్నారు. కులగణన పేరుతో ప్రజల్ని మోసం చేసే కుట్ర జరుగుతోంది. బీసీలకు ముఖ్యమంత్రి క్షమాపణ చెప్పాలి. బలహీన వర్గాలకు రేవంత్ రెడ్డి బలమైన వెన్నుపోటు పొడిచారు. కులగణనను స్వాగతిస్తున్నాం.. కానీ దానిపై అనుమానాలు ఉన్నాయి. కులగణనలో ఆర్థిక, రాజకీయపరమైన ప్రశ్నలు తొలగించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు ఓబీసీ శాఖ పెట్టలేదు. ఓబీసీలకు కేంద్రంలో ప్రత్యేక శాఖ ఉండాలని కేటీఆర్ ఎప్పుడో చెప్పారు.కాంగ్రెస్ పాలనలో 34 మంది నేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకున్నారు. చేతి వృత్తుల వారికి కాంగ్రెస్ హ్యాండ్ ఇచ్చింది. రేవంత్ రెడ్డి మా ఎమ్మెల్యేలపై దాడులు చేయడం ఆపాలి. రైతులకు రూ.500 బోనస్ ఇస్తున్నామని మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో ఈ ముఖ్యమంత్రి అబద్ధం చెప్పారు. మీ హామీలే పాములై మెడకు చుట్టుకుంటాయి. హామీలు విస్మరిస్తే ప్రజలే మిమ్మల్ని మళ్లీ రోడ్డుపై నిలబెడతారు. అధికారం చేపట్టి సంవత్సరమైనా మంత్రివర్గం పూర్తిగా నింపలేని అసమర్థుడు సీఎం రేవంత్ రెడ్డి. ఆయన ముఖ్యమంత్రి అయిన తర్వాత తెలంగాణలో రైతుబంధు, దళితబంధు వంటి అనేక పథకాలు ఆగిపోయాయి. కొత్త పథకాలు కాదు.. ఉన్న పథకాలకే పాతర వేశారు" అని మండిపడ్డారు.

## ఆ పదవులు పొందిన వారికి శుభాకాంక్షలు చెప్పిన సీఎం చంద్రబాబు..

అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నామినేటెడ్ పదవులు పొందిన 59 మందికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు వారికి దిశానిర్దేశం చేశారు. పదవులను బాధ్యతగా భావించి ప్రజల కోసం పనిచేయాలని ఆయన వారికి సూచించారు. పోరాటం, కష్టం, త్యాగం, పనితీరు, విధేయత, క్రమశిక్షణ ఆధారంగా పదవులు ఇచ్చినట్లు తెలిపారు.వైసీపీ హయాంలో వేధింపులకు గురైన పార్టీ నేతలు, కార్యకర్తలు, మహిళలు, యువతకు అవకాశం కల్పించినట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. అలాగే సమర్థత నిరూపించుకున్న బూత్ స్థాయి కార్యకర్తలకూ రాష్ట్రస్థాయి పదవులు కేటాయించినట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. దాదాపు 30 వేల దరఖాస్తులు పరిశీలించి తగిన వ్యక్తులకు తగిన విధంగా పదవులు ఇచ్చినట్లు ముఖ్యమంత్రి చెప్పుకొచ్చారు. పొలిటికల్ గవర్నెన్స్‌లో భాగంగా ఎంపికలు జరిగాయని సీఎం వెల్లడించారు. పదవులు పొందిన ప్రతి ఒక్కరూ కూటమి పార్టీలకు, ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని సీఎం చంద్రబాబు వారికి సూచించారు.కాగా, రెండో విడత నామినేటెడ్ పోస్టుల జాబితాను ఏపీ ప్రభుత్వం శనివారం విడుదల చేసింది. పార్టీ కోసం కష్టపడిన వారికి, వైసీపీ హయాంలో ఇబ్బందులకు గురైన వారికి సహా వివిధ అంశాలను పరిగణనలోకి తీసుకుని పదవులు కేయించారు. తొలి విడతలో 20 కార్పొరేషన్లకు ఛైర్మన్లతోపాటు సభ్యులు, డైరెక్టర్లు కలిపి మొత్తం 99 మందికి అవకాశం కల్పించగా.. రెండో విడతల 59 మందికి పదవులు లభించాయి.అయితే స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్‌గా అవకాశం కల్పించడంపై సీఎం చంద్రబాబుకు టీడీపీ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ట్విటర్ వేదికగా ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలియజేశారు. కొన్ని నెలలుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయ మైదానంలో ఉన్న చెత్తని శుభ్రం చేసే పనిలో నిమగ్నమై ఉన్నానని, ఆ పని దిగ్విజయంగా పూర్తి చేయడంతో నేడు స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్‌గా ముఖ్యమంత్రి నియమించారని పట్టాభి చెప్పారు. రాష్ట్రంలో ఉన్న ప్రతి పట్టణాన్ని, గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచే కీలకమైన బాధ్యతలు అప్పగించిన సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్‌కు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ ట్వీట్ చేశారు.

## మైసిగండి ఆలయ అభివృద్ధిలో మండల ప్రజలను భాగస్వాములు చేయాలి

### - కడ్తాల్ మండల నాయకులు సబావత్ బిచ్యా నాయక్

–ఆమనగల్

కల్వకుర్తి నియోజకవర్గంలో అతి పెద్దదైన మైసిగండి మైసమ్మ ఆలయం నూతన కమిటీని ఏర్పాటు చేసి మండల ప్రజలకు అందులో భాగస్వామ్యం కల్పించాలని మండల నాయకులు సబావత్ బిచ్యా నాయక్ అన్నారు. బుధవారం కడ్తాల్ మండల కేంద్రములో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మండల నాయకులు, మైసమ్మ అమ్మవారి భక్తులతో కలసి ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలోనే అత్యంత వైభవంగా జరిగే మైసమ్మ అమ్మవారి ఆలయ కమిటీ ఏర్పాటు చేసి 20 సంవత్సరాలు పూర్తయిందని వారు గుర్తు చేశారు. రాష్ట్రంలో ఉన్న అన్ని దేవాలయాల మాదిరిగా మైసిగండి దేవాలయ నూతన కమిటీని ఏర్పాటు చేయాలని అందులో మైసిగండి ప్రజలతో పాటు మండల ప్రజలకు కూడా ఆలయ కమిటీలో అవకాశం కల్పించాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ చేగూరి వెంకటేష్, మాజీ కో-ఆప్షన్



సభ్యులు జహంగీర్ బాబా, నాయకులు పిప్పల యాదయ్య, సత్యం యాదవ్, సిద్దిగారి దాసు, ఎర్రోళ్ల శ్రీకాంత్, రాజేందర్ గౌడ్, కే.రమేష్, నరేష్ నాయక్, జంగయ్య, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్లు ఎప్పుడో?

**- ధారూరు: గతేడాదియాసంగిలో ధారూరులో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రం**

**- ధారూరులో అధికారుల తీరుపై అధికార పార్టీ నాయకుల విస్మయం**

**- ప్రభుత్వాన్ని బద్నాం చేస్తున్నారంటూ ఆవేదన**

ధారూరు, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయకపోవడంపై అధికార పార్టీ నాయకులతో పాటు, రైతులు సంబందిత అధికారులపై తీవ్రంగా మండిపడుతున్నారు. గతంలో వానాకాలం, యాసంగిలో ధారూరులో వరి కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసి ధాన్యంను కొనుగోలు చేసిన అధికారులు ఈసారి మాత్రం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయకపోవటంపై విస్మయం వ్యక్తం చేస్తున్నారు. జిల్లా, మండలస్థాయి అధికారులు తీసుకుంటున్న ఏకపక్షంగా నిర్ణయాల వల్ల ధారూరు ప్రాంత రైతులకు నష్టం జరుగనుందని అధికార పార్టీ నాయకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారుల ఒట్టెద్దు పోకడతో రైతులు ఇబ్బందిపడటమే గాక ప్రభుత్వం బద్నాం అవుతుందని కాంగ్రెస్ నాయకులు వాపోతున్నారు. అధికారులు ఎవరినీ సంప్రదించకుండా ఇలాంటి నిర్ణయాలు తీసుకోవడం వల్ల గ్రామాల్లో రైతులకు తాము సమాధానం చెప్పుకోలేకపోతున్నామని వాపోతున్నారు. అవసరమైన చోట ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వ అదేశాలను అధికారులు పెడచెవిన పెట్టడం వల్ల తమకు ఇబ్బందికర పరిస్థితులు ఎదురవుతున్నాయని కాంగ్రెస్ శ్రేణులు ఆవేదన చెందుతున్నారు. కాగా ధారూరు క్లస్టర్ పరిధిలో పండించిన ధాన్యాన్ని ఎక్కడికి తీసుకెళ్లి అమ్ముకోవాలని ధారూరు, అల్లీపూర్, అవుసుపల్లి, చింతకుంట, హరిదాసుపల్లి గ్రామాల రైతులు ప్రశ్నిస్తున్నారు. వరి కోతలు ప్రారంభమవుతున్నందున ధారూరులో ఇప్పటికైనా ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని రైతులు సంబంధిత అధికారులను కోరుతున్నారు.ధారూరులో ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయకపోవడంపై అసెంబ్లీ స్పీకర్ జి.ప్రసాద్‌కుమార్ దృష్టికి తీసుకెళ్తాం. జిల్లా, మండలస్థాయి అధికారులు స్థానిక నాయకులతో సంప్రదించకుండా ధారూరులో కొనుగోలు కేంద్రాన్ని తొలగించారు. గతంలో వానాకాలం, యాసంగి సీజన్‌లో ధారూరులో ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటుచేశారు. ఈసారి ఏర్పాటు చేయకపోవడంతో రైతులు మమ్మల్ని ప్రశ్నిస్తున్నారు. అధికారులు తీసుకుంటున్న ఏకపక్ష నిర్ణయాల వల్ల ప్రభుత్వం బద్నాం అవుతోంది.

## రేపు హైదరాబాద్ లో వాటర్ బంద్..

హైదరాబాద్: రేపు నగరంలోని పలు ఏరియాల్లో నీటి సరఫరా ఉండదు. వాటర్ పైప్‌లైన్ మరమ్మతుల దృష్ట్యా సోమవారం ఉదయం ఆరు గంటల నుంచి మంగళవారం ఉదయం ఆరు వరకు వాటర్ సప్లై నిలిపివేస్తున్నారు. అమీర్‌పేట, ఎస్ఆర్ నగర్, ఎర్రగడ్డ, మూసాపేట, కూకట్‌పల్లి, కేసీహెచ్బీ, ఆర్సీపురం, లింగంపల్లి, మియాపూర్, మదీనాగూడ, అమీన్‌పూర్, జగద్గిరిగుట్ట పరిధి ఏరియాల్లో నీటి సరఫరాలో అంతరాయం ఉంటుంది.

## ఖలిస్తానీ తీవ్రవాది నిజ్జర్ సన్నిహితుడు అరెస్ట్..

–హైదరాబాద్ : గతేడాది కెనడాలో హత్యకు గురైన ఖలిస్తానీ తీవ్రవాది



హర్దీప్‌సింగ్ నిజ్జర్ సన్నిహిత అనుచరుడు అర్ష్ దల్లా అలియాస్ అర్ష్‌దీప్ సింగ్‌ను కెనడా పోలీసులు అరెస్ట్ చేశారు. భారత జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) మోస్ట్ వాంటెడ్ నేరగాళ్ల జాబితాలో అర్ష్ దల్లా పేరు కూడా ఉంది. అక్టోబరు చివరి వారంలో కెనడాలోని మిల్టన్ పట్టణంలో ఖలిస్తానీ తీవ్రవాదులు కాల్పులు జరిపిన ఘటన వెనుక అర్ష్ దల్లా ఉన్నాడని భారత నిఘా వర్గాలు గుర్తించాయి. దానిపై ప్రస్తుతం హాల్టన్ రీజియనల్ పోలీస్ సర్వీసు దర్యాప్తు చేస్తోంది. అర్ష్ దల్లా అరెస్టు విషయంలో కెనడా, భారత నిఘా సంస్థలు సమన్వయంతో పనిచేసినట్టు తెలుస్తోంది. అర్ష్ దల్లా తన భార్యతో కలిసి దాదాపు గత నాలుగేళ్లుగా కెనడాలోనే ఉంటున్నాడు. ఖలిస్తానీ టైగర్ ఫోర్స్ అనే తీవ్రవాద సంస్థకు గతంలో హర్దీప్‌సింగ్ నిజ్జర్ సారథ్యం వహించేవాడు. గత సంవత్సరం నిజ్జర్ హత్యకు గురయ్యాక.. ఆ సంస్థను అర్ష్ దల్లా లీడ్ చేస్తున్నాడని విచారణలో గుర్తించారు. ఈ ఏడాది సెప్టెంబరులో పంజాబ్‌లోని మోగా జిల్లాలో కాంగ్రెస్ నేత బల్జిందర్ సింగ్ బల్లి హత్యకు గురయ్యారు. ఈ హత్యను చేయించింది తానేనని అప్పట్లో అర్ష్ దల్లా ప్రకటించుకున్నాడు. తన తల్లిని పోలీసులు కస్టడీలోకి తీసుకోవడానికి కారకుడు అయినందు వల్లే బల్జిందర్ సింగ్ బల్లిని మర్డర్ చేయించానని అర్ష్ దల్లా ప్రకటించడం ఆనాడు కలకలం రేపింది.

## క్వెరెటారోలో బార్‌పై కాల్పులు..10మంది మృతి

హైదరాబాద్ : సెంట్రల్ మెక్సికన్ నగరంలోని క్వెరెటారోలో బార్‌పై శనివారం ముష్కరులు జరిపిన దాడిలో 10 మంది మృతి చెందారు. ఆయుధాలతో వచ్చిన నలుగురు వ్యక్తులు బార్‌లోపై దాడి జరిపారు. ఈ దాడిలో 10 మంది మృతి చెందగా, ఏడుగురు గాయపడ్డారు. ఘటనలో గాయపడిన వారిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఒక్కప్పుడు క్వెరెటారో మెక్సికోలోని



సురక్షితమైన నగరాల్లో ఒకటిగా పరిగణించబడేది. అయితే ఇది ప్రస్తుతం హింసాత్మకంగా మారుతోంది. ఇందులో ఎక్కువ భాగం మాదకద్రవ్యాల అక్రమ రవాణా, ముఠాలతో ముడిపడి ఉంది. 2006 నుండి 450,000 కంటే ఎక్కువ మంది హత్య చేయబడ్డారు.

# కురుమూర్తి స్వామిని దర్శించుకున్న రేవంత్ రెడ్డి..





**-ఘాట్ రోడ్ ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి శంకుస్థాపన.**

అక్షర విజేత ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మహబూబ్ నగర్ జిల్లాలో పర్యటిస్తున్నారు.హైదరాబాద్ నుంచి రోడ్డు మార్గాన మహబూబ్ నగర్ జిల్లాకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేరుకున్నారు. జిల్లాలోని చిన్న చింతకుంట మండలం అమ్మాపురంలోని జరుగుతున్న కురుమూర్తి స్వామి జాతరలో పాల్గొనున్నారు. కురుమూర్తి స్వామి దేవాలయానికి సమీపంలో ఘాట్ రోడ్ ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం కురుమూర్తి స్వామి స్వామిని దర్శించుకుని సీఎం రేవంత్ రెడ్డి ఆదివారం మధ్యాహ్నం ప్రత్యేక పూజలు చేశారు.

### ప్రతిరోజు నూతన ఉత్సాహంతో ముందుకు సాగుతున్న మన గురుస్వామి

## మహాపాదయాత్ర బృందం... ఉమా శంకర్ రెడ్డి గురు స్వామి.

అక్షర విజేత, శంకర్ పల్లి

గత నెల 19వ తారీకు ప్రారంభమైన మన గురుస్వామి మహాపాదయాత్ర చేస్తున్న స్వాములలో ప్రతిరోజు రెట్టింపు పైన ఉత్సవంతో శ్రీస్వామి వారి పైన భక్తితో ముందుకు సాగుతుంది గత రాత్రి సేలం శ్రీఅయ్యప్ప స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మన గురుస్వామి మహాపాదయాత్ర బృందం ఆదివారం రోజు ఉదయాన్నే బయలుదేరి సేలం నుండి 22 కిలోమీటర్ల పాదయాత్ర అత్తంగూర్ అమ్మన్ ఆలయంలో మధ్యాహ్నం బిక్ష కోసం కార్యక్రమం అక్కడ ఏర్పాటు చేశారు. ఈరోజు ఈ బిక్ష కార్యక్రమాన్ని మొయినాబాద్ మండలం సురంగల్ గ్రామానికి చెందిన శేఖర్ చారి గురు స్వామి కల్పన కుమారులు చిరంజీవులు సాయి, నందు, నిఖిల్ చారి నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమా శంకర్ రెడ్డి గురుస్వామి మాట్లాడుతూ శేఖర్ గురుస్వామి స్వాముల సేవలో ఎల్లప్పుడూ ముందు ఉంటాడని సురంగల్ గ్రామా గురుస్వామిగా ప్రతి సంవత్సరం శ్రీ స్వామివారి దీక్ష తీసుకుంటూ శ్రీఅయ్యప్ప స్వామి వారి దివ్య దర్శనం చేసుకుంటాడని నిరంతరం స్వామివారి సేవలో ఉంది శేఖర్ చారి గురుస్వామి పైన వారి కుటుంబ సభ్యుల పైన శ్రీఅయ్యప్ప స్వామి వారి ఆశీస్సుల తో పాటు మన గురుస్వామి మహాపాదయాత్ర బృందం స్వాములందరి దీవెనలు వారి కుటుంబం పై ఉండాలని ఉమా శంకర్ రెడ్డి గురు స్వామి శ్రీఅయ్యప్ప స్వామి వారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు, టంగుటూరు నరసింహారెడ్డి స్వామి, బౌరంపేట్ రామ్ రెడ్డి స్వామి, ఎన్కేపల్లి అంజిరెడ్డి స్వామి, ముత్యంరెడ్డి స్వామి, కేతిరెడ్డిపల్లి శ్రీశైలం స్వామి, శ్రీనివాస్ స్వామి, నస్కల్ సతీష్ స్వామి, గోపాల్ రెడ్డి స్వామి, మన్నాన్పల్లి సిద్దు స్వామి, నాగారం శ్రీకాంత్ రెడ్డి



స్వామి, శ్రీపాల్ రెడ్డి స్వామి, మిర్జాగూడ నవీన్ స్వామి, శంకర్పల్లి మున్నాస్వామి, ఎల్లకొండ మల్లేష్ స్వామి, వివిధ గ్రామాల నుండి పాదయాత్రలో పాల్గొంటున్న గురుస్వాములు, స్వాములు, తదితరులు పాల్గొన్నారు.

## నిర్ణీత గడువులో కుటుంబ సర్వేక్షణ పూర్తి చేయాలి





అక్షర విజేత నర్సింహులపేట

మహబూబాబాద్ జిల్లానర్సింహులపేట మండల కేంద్రానికి రాష్ట్ర ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు స్పెషల్ క్యాంపస్ డే సందర్భంగా జిల్లా పరిషత్ సీఈవో పురుషోత్తం, తొర్రూర్ ఆర్డీవో గణేష్, తహశీల్దార్ చప్పిడి నాగరాజు, ఎం పి ఓ కిన్నెర యాకయ్య, పోలింగ్ కేంద్రాలను సందర్శించి,నర్సింహు లపేట, రామన్నగూడెం, ముంగిమడుగు గ్రామాలలో ఎన్యూమరేటర్స్ సర్వే చేస్తున్న బ్లాకులలో పర్యవేక్షణ చేసి నమోదు చేస్తున్న వివరాలపై ఆరా తీసి ఎన్యుమరేటర్స్ కు తగు సూచనలు చేసి సమయపాలన పాటించాలని నిర్ణీత కాలంలో సర్వే పూర్తి చేయాలని సూచించారు, ఈ కార్యక్రమంలో నాయబ్ తహశీల్దార్ గద్దల సంజీవ, గిర్థవర్ అఖిల్, గ్రామపంచాయతీ కార్యదర్శి కె.వెంకటేశ్వర్లు,కారోబార్ బేతమల్ల రమేష్, బి ఎల్ ఓ లు వేముల శ్రావణి, సమ్మెట లలిత, బేతమల్ల సుహాసిని, నేలకుర్తి విమల పాల్గొన్నారు

## కల్లుగీత కార్మిక సంఘం 67వ, వసంతోత్సవాల గోడ ప్రతి ఆవిష్కరణ

అక్షర విజేత నర్సింహులపేట

మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండల కేంద్రంలో జరిగిన కల్లుగీత కార్మిక సంఘం సభలో నర్సింహులపేట మండలం, సంఘం అధ్యక్షులు డోనికెన రామన్న గౌడ్, నర్సింహులపేట గ్రామ సొసైటీ అధ్యక్షులు గాడి పెల్లి రవి,... సంఘం ఏర్పడి 67 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సంయుక్తంగా గోడ ప్రతిని ఆవిష్కరించారు, అనంతరం మండల అధ్యక్షులు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 1957లో కల్లుగీత కార్మిక సంఘం ఏర్పడిందని, తెలంగాణ విభజన తర్వాత రాష్ట్రంలో ఏర్పడి పది వసంతాల ప్రస్థానంలో కల్లుగీత కార్మిక సంఘం సాధించిన విజయాల గురించి, సాధించాల్సిన లక్ష్యాల గురించి తెలియజేయుటగాను , మరియు 67వ వసంతోత్సవాలను ఈనెల 29వ తారీఖు నాడు ఉదయం 11 గంటలకు సిరోలు మండలం చింతపల్లి గ్రామం హైవే ప్రక్కన గల జి. హెచ్ గార్డెన్ లో నిర్వహించనున్నట్లు తెలియజేశారు, ఈ కార్యక్రమానికి మహబూబాబాద్ జిల్లాలో ఉన్న అన్ని మండలాల అధ్యక్షులు మరియు అన్ని గ్రామాల కల్లుగీత కార్మిక సంఘ సభ్యులు సొసైటీ అధ్యక్షులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు, ఈ కార్యక్రమంలో గండి



శ్యాంసుందర్, మొగలగాని పురుషోత్తం,గండి ప్రభాకర్ పూజారి సోమయ్య, ఉర్లుగొండ వెంకన్న, వడ్లకొండ యాకయ్య, గుండ గాని వెంకన్న చిర్ర సతీష్ తదితరులు పాల్గొన్నారు

### రాష్ట్రస్థాయి నెట్ బాల్
## ఛాంపియన్స్ నారాయణపేట జిల్లా జట్టు



అక్షర విజేత నారాయణపేట/

నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ క్రీడా ప్రాంగణంలో ఈ నెల 7 నుండి 9 వరకు జరిగిన 3వ తెలంగాణ రాష్ట్ర స్థాయి నెట్ బాల్ ఫాస్ట్ 5 బాలుర ఛాంపియన్స్ గా నారాయణ పేట్ జిల్లా జట్టు నిలిచింది మరియు 8 నుండి 10 వరకు జరిగిన 7వ రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ బాలుర విభాగంలో రెండవ స్థానం నిలిచిందని జిల్లా నెట్ బాల్ సంఘం అధ్యక్ష కార్యదర్శులు

డా" రామ్మోహన్ గౌడ్ అంజద్ అలీ తెలిపారు ఈ విజయం పట్ల జిల్లా యువజన క్రీడల అధికారి శెట్టి వెంకటేష్ కొండాపూర్ గిరిజన గురుకుల నెట్బాల్ అకాడమీ చైర్మన్ రాజారాం జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి నర్సింలు జిల్లా పిఈటి లు మరియు పిడి లు క్రీడా అభిమానులు ఆనందం వ్యక్తం చేశారు

## శ్రీకృష్ణుడి నిజ భావమును తెలుపు భగవద్గీత ప్రచారం



అక్షర విజేత గద్వాల/గట్టు

జోగులాంబ గద్వాల నియోజకవర్గం గద్వాల జిల్లా గట్టు మండలం మల్లాపురం గ్రామంలో ఇంటింటికి గడప గడపకు వెళ్లి శ్రీకృష్ణుడి నిజ భావమును సంపూర్ణంగా తెలియజేసే భగవద్గీత ను ప్రచారం చేయడం ఎంతో గొప్ప విషయం అని గ్రామ పెద్దలు నాయకులు అనడం జరిగింది మన సాంప్రదాయాలను గుర్తు చేస్తూ అన్ని సాంప్రదాయాల గురించి వివరిస్తూ భగవద్గీత శ్లోకాలను వివరిస్తూ శ్రీ శ్రీ శ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల ఆధ్వర్యంలో త్రైత సిద్ధాంతం ప్రబోధా సేవా సమితి ఆధ్వర్యంలో అయిజ కమిటీ సభ్యులు పాల్గొన్నారు ఆధ్యాత్మిక ప్రచారంలో భాగంగా పాల్గొన్నటువంటి కమిటీ ప్రెసిడెంట్ నరేష్ కుమార్ భాస్కర్ ఈశ్వరి భారతి విష్ణు అక్షయ లక్ష్మి తదితరులు పాల్గొని ప్రచారం చేయడం జరిగింది.

## ప్రగల్బాలు మాని పరిపాలన మీద దృష్టి పెట్టు.



**-కేసీఆర్ పై మీ వాక్యలు తెలంగాణా సమాజం తల దించుకొనేలా ఉన్నాయి**

**- మూసి నది ప్రక్షాళన కంటే ముందు మీ కంపు నోరు ప్రక్షాళన చేయాలి**

**- సీఎం రేవంత్ పై నిప్పులు చెరిగిన జోగులాంబ గద్వాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ**

అక్షర విజేత గద్వాల్ ప్రతినిధి

బాసు హనుమంతు నాయుడు సీఎం రేవంత్ పాదయాత్రలో కేసీఆర్ పై తిట్ల పురాణంకే సరిపోయింది అని బాసు హనుమంతు నాయుడు అన్నారు.మాజీ ముఖ్యమంత్రి, తెలంగాణ సాధకుడు,నీ తండ్రి వయసున్న కెసిఆర్ మీద రేవంత్ నోటికొచ్చినట్లు మాట్లాడటంపై ఆయన తీవ్రంగా ఖండించారు.. ఈ సందర్భంగా ఆదివారం అయన ఓ ప్రకటనను విడుదల చెసి,మాట్లాడారు.%జూ

%తప్పు మీద తప్పు చేసి వదరబోతులా ప్రవర్తిస్తున్న రేవంత్ రెడ్డి తీరును తెలంగాణా ప్రజలందరు గమనిస్తున్నారు అని అన్నారు.నీ పుట్టిన రోజున తండ్రి వయసున్న కేసీఆర్ గారి మీద, తెలంగాణ కోసం కొట్లాడిన గొప్ప వ్యక్తి మీద,నువ్వు చేసిన నీచమైన వ్యాఖ్యలు అత్యంత హేయం అని మండిపడ్డారు.నీ లాగా వికృతంగా మాట్లాడే ముఖ్యమంత్రి నీ ఈ దేశం ఎప్పుడూ చూసి ఉండము అని అన్నారు.పోరాడి సాధించుకున్న రాష్ట్రాన్ని, అభివృద్ధి పథంలో నడిపిన గంభీరమైన చరిత్ర మాది.బ్యాగులు మోసి, బ్యాగులు పంచి అడ్డ తోవన అధికారంలోకి వచ్చిన నీచ చరిత్ర నీది. నీ దోపిడిని,నీ దొంగబుద్ధిని నిరూపించి ప్రజా క్షేత్రంలోనే నీకు బుద్ధి చెబుతాం అని అన్నారు.పిచ్చి ప్రగల్బాలు మాని పరిపాలన మీద దృష్టి పెట్టాలని కోరారు.నిరంకుశత్వం మాని నిర్మాణాత్మక నిర్ణయాలపై శ్రద్ధ వహించు.తెల్లారి లేస్తే కెసిఆర్ తలుచుకునేది నువ్వే,లికేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేయడం మీ జేజమ్మ తరం కాదు అని అన్నారు.కేసీఆర్ పై మీరు చేసిన వాక్యలు మీ నీచ సంస్కృతికి అద్దం పడుతున్నాయని ఆయన అన్నారు.

## ఇందిరమ్మ రాజ్యానికి బాటలు వేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి

**- కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు పోలినేని లింగారావు**



అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిది:

పేదరిక నిర్మూలన కోసం ఇందిరమ్మ చేపట్టిన సంక్షేమ పథకాలను కొనసాగింపుగా తెలంగాణ రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి సరికొత్త పథకాలకు శ్రీకారం చుట్టి ఇందిరమ్మ రాజ్యానికి బాటలు వేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు పోలినేని లింగారావు అన్నారు. ఆదివారం ఆయన జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అభివృద్ధి సంక్షేమ పథకాలను గడపగడపకు అందిస్తూ..ఇందిరమ్మ కలలుగన్న రాజ్యాన్ని నిర్మించుకోవడమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో దేశంలోనే అత్యుత్తమ స్థాయికి తీసుకెళ్లేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రోజుకు 18 గంటల పాటు పనిచేస్తున్నారన్నారు.

# విధ్వంసం సృష్టించి విజయోత్సవాలా..చదువు అన్నారెడ్డి

**అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:**

రాష్ట్రంలో కోలుకోలేని విధ్వంసం సృష్టించి విజయోత్సవాలు నిర్వహిస్తారా..ఎనుముల వారి ఏడాది ఏలికలో..తెలంగాణ బతుకు చీలికలు, పీలికలైందని, కాంగ్రెస్ సర్కారు కొలువుదీరి సంవత్సరం పూర్తవుతున్న సందర్భంగా నిర్వహించాల్సింది విజయోత్సవాలు కాదని..'కుంభకోణాల కుంభమేళా' అంటూ సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు చదువు అన్నారెడ్డి విమర్శలు గుప్పించారు. ఆదివారం ఆయన జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని పాతరేసిన నేపథ్యంలో జరపాల్సింది విజయోత్సవాలు కాదని..ప్రజావంచన వారోత్సవాలన్నారు. ఎనుముల వారి ఏడాది పాలనలో చెప్పుకోవడానికి ఏమున్నది గర్వకారణం అంటే..మూసీలో లక్షన్నర కోట్ల మూటల వేట..కొడంగల్ లిఫ్టులో వేల కోట్ల కాసుల వేట..బావమరిదికి అమృత్ టెండర్లు, కొడుకులకు వేలకోట్ల కాంట్రాక్టులు కట్టబెట్టే ముఖ్యమంత్రి, మంత్రులు జరుపుకోవాల్సింది విజయోత్సవాలు కాదని.."కరప్షన్ కార్నివాల్" అని అన్నారు. ఏడాది కాలంగా ప్రతిరోజూ పరిపాలనా వైఫల్యాలకు కేరాఫ్ కాంగ్రెస్ సర్కారని..సకల రంగాల్లో సంక్షోభం తప్ప సంతోషం లేని సందర్భాలకు చిరునామా రేవంత్ పాలన అని..మరి ఏ ముఖం పెట్టుకుని విజయోత్సవాలు నిర్వహిస్తారని చదువు అన్నారెడ్డి ప్రశ్నించారు. ప్రజలకిచ్చిన 6 గ్యారెంటీలు, 420 హామీల్లో ఒక్కటంటే ఒక్క వాగ్దానం కూడా సరిగ్గా అమలు చేయకుండా జనం పైసలతో 25 రోజులపాటు జల్సాలు చేసుకుంటారా..అని ప్రశ్నించారు. "రుణమాఫీ కాక, పెట్టుబడి సాయం అందక, పేద రైతులు దు:ఖంలో ఉంటే..మీరు వందల కోట్లతో విజయోత్సవాలు చేసుకుంటారా..హైడ్రా, మూసీ బాధితులు బాధలో ఉంటే మీరు బాజాభజంత్రీలతో పండుగ చేసుకుంటారా..ఆడబిడ్డలు రక్షణ లేక అల్లాడుతుంటే మీరు విజయోత్సవాల పేరిట విర్రవీగుతారా..వృద్ధులు పింఛన్ల పెంపు కోసం వెయ్యి కళ్లతో ఎదురు చూస్తుంటే మీరు దయలేకుండా దావత్‌లు చేసుకుంటారా" అంటూ ఆయన ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ భర్తీ చేసిన ఉద్యోగాల ప్రక్రియను కాంగ్రెస్ ఖాతాలో వేసుకోవడం నయవంచన కాదా..అని ప్రశ్నించారు. పావుశాతం కూడా రుణమాఫీ పూర్తిచేయకుండా వందశాతం చేశామని చెప్పుకోవడం దగా కాదా..200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 కే సిలిండర్ పథకాలకు సవాలక్ష ఆంక్షలు పెట్టి మెజారిటీ అర్హులను దూరం చేయడం మోసం కాదా..75 ఏళ్ల స్వతంత్ర్య భారత చరిత్రలో



అతితక్కువ సమయంలో అత్యధిక ప్రజా వ్యతిరేకత మూటగట్టుకున్న తొలి ప్రభుత్వం, ఏకైక రాష్ట్ర ప్రభుత్వం ఇదేనని..ఈ ముఖ్యమంత్రికి పాలనపై పట్టు కాదు..ఈ ప్రభుత్వానికి తెలంగాణపై ప్రేమలేదని విమర్శించారు. పేదల ఇళ్లు కూల్చి రోడ్డున పడేసిన కాంగ్రెస్ సర్కారుకు అసలు మనసే లేదని. విజయోత్సవాలు అంటే ఏంటో కూడా తెలియని ఈ అసమర్థ పాలకులకు ఆ పదాన్ని వాడే హక్కే లేదని ఆయన ఘాటుగా వ్యాఖ్యానించారు.

# ముల్కలపల్లి గ్రామంలో జన్మించిన కోహినూర్ వజ్రం

**- చదువుకున్న చదువులతో రాణించి..ఉద్యోగంలో స్థిరపడి..మరో 1500 మందికి ఉద్యోగ అవకాశాలు**

**- యువతకు ఆదర్శంగా నిలుస్తున్న చదువు మహిపాల్ రెడ్డి**

**= శ్రీరామ్ ఫైనాన్స్ లో తెలంగాణ వైస్ ప్రెసిడెంట్ గా రాణిస్తున్న రైతన్న ముద్దుబిడ్డ**





**అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిది,:**

పుట్టింది మారుమూల గ్రామం..పెరిగింది వ్యవసాయం చేసే రైతు కుటుంబం..తండ్రి ప్రోత్బలంతో చదువుకున్న చదువులతో రాణించి..ప్రస్తుతం శ్రీరామ్ ఫైనాన్స్ లో తెలంగాణ వైస్ ప్రెసిడెంట్ గా కొనసాగుతున్న చదువు మహిపాల్ రెడ్డి విలేకరులతో తన మనోభావాలను పంచుకున్నాడు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలం ముల్కలపల్లి గ్రామానికి చెందిన రైతు నాయకుడు..తెలంగాణ మలిదశ ఉద్యమ నాయకుడు..సర్పంచుల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు చదువు అన్నారెడ్డి-సరోజనమ్మ దంపతులకు 26 అక్టోబర్ 1975న రెండవ సంతానంగా జన్మించిన ఈ కోహినూర్ వజ్రం విద్యాభ్యాసం తన తండ్రి చదువు అన్నారెడ్డి గ్రామస్తుల పిల్లల కోసం గ్రామంలో కట్టించిన యుపిఎస్ పాఠశాలలో 1వ తరగతి నుంచి 4వ తరగతి వరకు విద్యనభ్యసించి అనంతరం 5వ తరగతి నుంచి 7వ తరగతి వరకు సరస్వతి శిశు మందిర్ జమ్మికుంటలో, 8వ తరగతి నుంచి 10వ తరగతి వరకు కాకతీయ హైస్కూల్ హుజురాబాద్ లో, ఇంటర్ అరుణోదయ కాలేజీ హనుమకొండలో, డిగ్రీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ కాకతీయ యూనివర్సిటీ నందు విద్యాభ్యాసాన్ని పూర్తిచేసిన ఆయన 2000 సంవత్సరంలో తన తండ్రి ఇచ్చిన స్ఫూర్తితో శ్రీరామ్ ఫైనాన్స్ లో చేరాడు. చిన్నప్పటి నుంచే కష్టపడే తత్వాన్ని అలవర్చుకున్న మహిపాల్ రెడ్డి శ్రీరామ్ ఫైనాన్స్ లో చేరినప్పటి నుంచే బాగా కష్టపడుతూ అంచెలంచెలుగా ఎదిగారు. హైదరాబాద్ లో శ్రీరామ్ ఫైనాన్స్ లో ఎగ్జిక్యూటివ్ గా ఉద్యోగంలో చేరిన ఆయన ఆ తర్వాత వరంగల్ శ్రీ రామ్ ఫైనాన్స్ మేనేజర్ గా, వరంగల్ డివిజనల్ మేనేజర్ గా, అనంతరం హైదరాబాదులో తెలంగాణ రీజనల్ మేనేజర్ గా పనిచేసి, ప్రస్తుతం శ్రీరామ్ ఫైనాన్స్ తెలంగాణ వైస్ ప్రెసిడెంట్ గా కొనసాగుతున్నాడు. చదువుకున్న చదువులతో తాను ఒక్కడే బాగుపడకుండా..ఎంతోమంది నిరుద్యోగ యువతకు ఆదర్శంగా నిలిచి..శ్రీరామ్ ఫైనాన్స్ లో ఉద్యోగాలను కల్పించి..నిరుపేద కుటుంబాలకు చెందిన యువకులకు అండగా నిలిచి..అందరికీ ఆదర్శ ప్రాయుడిగా ముందుకు సాగుతున్నాడు. ముల్కలపల్లి గ్రామంలో చదువు సరోజినమ్మ-అన్నారెడ్డి దంపతులకు రెండవ సంతానంగా జన్మించిన మహిపాల్ రెడ్డి తండ్రికి తగ్గ తనయుడిగా జన్మనిచ్చిన తల్లిదండ్రులకు, పుట్టిన ఊరికి, చదువు నేర్పిన గురువులకు, తోటి స్నేహితులకు పేరు ప్రఖ్యాతులు తీసుకువస్తున్నాడు. ఈ క్రమంలో రాష్ట్రంలో సుమారుగా 1500 మంది నిరుద్యోగ యువతకు, తన సొంత మండలంలో సుమారుగా 100 మంది నిరుద్యోగ యువతకు శ్రీరామ్ ఫైనాన్స్ లో ఉద్యోగాలు కల్పించి..నిరుపేద కుటుంబాలను వీధిన పడకుండా వారిని ఆదుకోవడంతో శ్రీరామ్ ఫైనాన్స్ లో ఉద్యోగాలు పొందిన యువకుల తల్లిదండ్రులు ఆయనను వారి ఆరాధ్య దైవంగా భావిస్తున్నారు. చదువు మహిపాల్ రెడ్డిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకుని..ముందుకు పోయినట్లయితే రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య అనేదే ఉండదని, ఆయన యొక్క గొప్పతనాన్ని, సేవాభావాన్ని ఈ సందర్భంగా ఉమ్మడి ఓరుగల్లు జిల్లా ప్రజలు, ప్రముఖులు, విద్యావేత్తలు అభినందిస్తున్నారు. ఆయన చేసే వృత్తిలో కఠినత్వంగా ఉన్నప్పటికీ..డ్యూటీ అయిపోయిన తర్వాత.. శ్రీరామ్ ఫైనాన్స్ లో ఉద్యోగం చేసే వారిపై మమకారాన్నే చూపిస్తారని, ఆయన వృత్తిలో భాగంగా ఎన్నో అవార్డులు అందుకున్నప్పటికీ, ఆయన కోరుకునేది మాత్రం కష్టం ఫలితం మాత్రమేనని తోటి ఉద్యోగులు అంటున్నారు. అదేవిధంగా పదవ తరగతిలో విద్యలో రాణిస్తున్న విద్యా కుసుమాలకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 2014 సంవత్సరం నుంచి 3000 మంది విద్యార్థులకు 5000 రూపాయల చొప్పున స్కాలర్షిప్ లు అందజేస్తున్నట్లు ఈ సందర్భంగా మహిపాల్ రెడ్డి విలేకరులకు తెలిపారు.


# సాగులో లేని భూములకు రైతుబంధు నిలిపివేయాలి.!

**- రైతుబంధు లబ్ధిదారుల ధ్రువీకరణలో రెవిన్యూ అధికారుల పాత్రపై ప్రభుత్వం విచారణ చేయాలి**

**- ఎన్ హెచ్ ఆర్ సి మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు గంట హరీష్ కుమార్ విజ్ఞప్తి**

**అక్షర విజేత మరిపెడ:-**

గత ప్రభుత్వం వ్యవసాయదారులకు ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రైతుబంధు పథకం అవినీతి అక్రమార్కుల చేతిలోకి పోయిందని, కోట్లాది రూపాయల ప్రభుత్వ ప్రజాధనం దుర్వినియోగం అయిందని జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు గంట హరీష్ కుమార్ అన్నారు. అన్నదాతలైన రైతులను ఆదుకోవాలనే సదుద్దేశంతో గత ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందని అన్నారు. కానీ నిజమైన వ్యవసాయ సాగు భూములకు కాకుండా వ్యవసాయానికి ఉపయోగపడని, సాగుబాటుకు పనికిరాని భూములకు రైతుబంధు పథకం లబ్ధి చేకూరేలా కొంతమంది అవినీతి అక్రమార్కులు అధికారులతో కుమ్మక్కై ప్రభుత్వ ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని ఆయన అన్నారు. గుట్టలు, శిఖాలు, రాళ్లు రప్పలు ఉన్నటువంటి బోడు భూములకు రెవెన్యూ అధికారులు, ఉద్యోగులు తప్పుడు ధ్రువీకరణలు ఇచ్చి రైతుబంధు పథకాన్ని నిర్వీర్యం చేసి కోట్లాది ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడానికి కారుకులయ్యారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నగరాలలో, పట్టణాలలో వ్యవసాయానికి ఉపయోగపడని భూములకు కూడా రైతుబంధు ఇచ్చారని ఇందులో వ్యవసాయం అంటే తెలియని పెద్ద పెద్ద కుబేరులు రైతుబంధు పథకాన్ని లబ్ధి పొందారని ఆయన అన్నారు. ఈ విషయంలో రేవంత్ రెడ్డి సర్కార్ రైతుబంధు పథకం ద్వారా దుర్వినియోగం అయి అక్రమంగా లబ్ధి పొందిన లబ్ధిదారుల నుండి ప్రజాధనాన్ని రికవరీ చేయడానికి ప్రత్యేకంగా విచారణ కమిటీని ఏర్పాటు చేసి దోషులపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అక్రమంగా పట్టాలు ఇచ్చి సాగుబాటుకు ఉపయోగపడని భూములను వ్యవసాయ భూములుగా నిర్ధారించిన రెవెన్యూ అధికారులపై కూడా చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరారు. ఎన్ హెచ్ ఆర్ సి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య ఆధ్వర్యంలో



త్వరలో రైతుబంధు ప్రజాధనం దుర్వినియోగంపై ప్రతి జిల్లా కేంద్రంలో మేధోమథన కార్యక్రమం చేపట్టుటకు తగు కార్యచరణ రూపొందిస్తున్నామని అన్నారు. అవినీతి అక్రమార్కులను సమాజంలో దోషులుగా చూపించడానికి మా సంస్థ ఇప్పటికే అనేక కార్యక్రమాలు చేపట్టిందని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వ ప్రజాధనాన్ని కాపాడడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

## హమాలీ పరశురాముడు కుటుంబానికి న్యాయం చేయాలి



**- కుటుంబాన్ని పరామర్శించిన గొంగళ్ళ రంజిత్ కుమార్**

**- మైనర్ బాలికను ప్రేమ పేరుతో వేధించిన ప్రేమోన్మాది పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి**

**- గొంగళ్ల రంజిత్ కుమార్ నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్**

**అక్షర విజేత గద్వాల్ ప్రతినిధి**

ఈనెల 6 వ తారీఖు నాడు గజ్జలమ్మ వీధికి చెందిన కురువ పరుశురాముడు కూతురు ఐన మైనర్ బాలికపై అదే వీధికి చెందిన వినోద్ అనే అబ్బాయి ప్రేమ పేరుతో వేధింపులకు గురి చేస్తున్న క్రమంలో ఆ బాలికను మధ్యలోనే చదువు మాన్పించారు. అయినా కూడా ఆ అబ్బాయి తీరులో మార్పు రాకపోవడంతో ఈనెల 6వ తారీఖు నాడు నేరుగా మైనర్ బాలిక ఇంటికి వెళ్లి వేధించడంతో పాటు అసభ్యకరంగా ప్రవర్తించడంతో అప్పుడే వచ్చిన ఆ బాలిక తండ్రి నీ చూసి ఆ అబ్బాయి పరారయ్యాడు. దీంతో మనస్థాపానికి గురైనటువంటి పరుశు రాముడు ఎన్నిసార్లు చెప్పినా నా కూతుర్ని వేధిస్తున్నాడని గతంలో పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన కూడా అబ్బాయి తీరు మారకపోవడంతో వారిని ఎదుర్కొనే బలం లేదని అవమాన భారంతో అదేరోజు ఆరో తారీఖు బుధవారం రోజు రైలుకి ఎదురెళ్లి ఆత్మహత్య చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా గొంగళ్ళ రంజిత్ కుమార్ వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి మనోధైర్యాన్ని ఇస్తూ మైనర్ బాలికపై వేధింపులకు గురిచేసిన వారిని వెంటనే అరెస్టు చేసి చట్టపరమైన చర్యలు తీసుకొని శిక్షించాలని డిమాండ్ చేశారు. పరామర్శించిన వారిలో కన్వీనర్ బుచ్చిబాబు నడిగడ్డ హక్కుల పోరాట సమితి నాయకులు విష్ణు నాయుడు, రంగస్వామి, ప్రేమ్ రాజ్, కార్తీక్, అంజి, కృష్ణ, రవి, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

## జర నీటి వృధాను అరికట్టండి సారు

**అక్షర విజేత నర్సింహులపేట**




మండల కేంద్రంలోని రెండు లక్షల లీటర్ల కెపాసిటీ గల ఓవర్ హెడ్ ట్యాంక్ నుండి గత వారం రోజుల నుండి నీటి నిల్వచేసే పైప్ లీకేజీ వలన నీరు వృధాగా పోతున్న అటువైపు కన్ను ఎత్తయిన చూడని మిషన్ భగీరథ ఏఈ వాటర్ మెన్. ప్రతినిత్యం ట్యాంక్ ఓవర్ ఫ్లో అయ్యి గంటల తరబడి నీరు అంతా వృధాగా పోతుంది, సరైన పర్యవేక్షణ లేకపోవడం వలన నీటి ప్రవాహం అంతా మండల పరిషత్ కార్యాలయం ముందు నుంచి వెళుతున్న సంబంధిత ఆర్.డబ్ల్యూ.ఎస్,ఏ.ఈ, గాని గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ పట్టించుకోకపోవడం వలన ఉదయం నుండి సాయంత్రం వరకు నీరు అంతా వృధాగా పోయి పక్కనే ఉన్న కుంటలో కలుస్తుంది, గృహ అవసరాలకు కనీసం గంటసేపైనా నీటి సరఫరా చేయని అధికారులు సిబ్బంది ఇదంతా చోద్యం చూస్తున్నారు తప్ప మరమ్మతులు చేయట్లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు ఇప్పటికైనా స్పందించి నీటి వృధాను అరికట్టి మరమ్మతులు చేయాలని ప్రజలు కోరుతున్నారు

## సెలవు రోజుల్లో కులగణన సర్వే నుంచి టీచర్లకు మినహాయింపు ఇవ్వాలి.




**-అత్యవసర పని ఉన్న టీచర్లకు సాధారణ సెలవులు మంజూరు చేయాలి.**

**-తపస్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పూజరి రమేశ**

**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నవంబర్ 6 తేదీ నుండి చేపట్టిన కులగణన సర్వేలో పాల్గొంటున్న టీచర్లు శిక్షణలో పాల్గొని ఈ నెల 9వ తేదీ నుండి ఇంటింటికి తిరుగుతూ సమాచారాన్ని సేకరించడం జరుగుతుంది. మంచాల మండలంలో ఆదివారం కూడ టీచర్లు ఇంటింటికి తిరుగుతూ కులగణన సమాచారాన్ని సేకరిస్తున్నారు. వారంలో ఆరు రోజులు ఉదయం పూట పాఠశాలకు వెళ్లి విద్యార్థులకు పాఠాలు బోధిస్తూ మధ్యాహ్న సమయం నుండి ఇంటింటికి తిరుగుతూ కులగణన సర్వేకు వెళ్లి, సెలవు రోజుల్లో (ఆదివారం, పండుగ పూట) కూడ కులగనన సర్వే నిర్వహించాలంటే టీచర్లు శారీరకంగా, మానసికంగా ఒత్తిడికి గురవుతున్నారు. కావున ప్రభుత్వం వెంటనే స్పందించి సెలవు దినాల్లో టీచర్లకు సర్వే విధుల నుంచి మినహాయింపు ఇవ్వాలని అత్యవసర పని ఉన్న టీచర్లకు సాధారణ సెలవులు (సిఎల్స్) మంజూరు చేయాలని తపస్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పూజరి రమేశ ప్రభుత్వాన్ని కోరారు. %ఎ%ఆదివారం మంచాల మండలం చాంద్ ఖాన్ గూడ గ్రామంలో మాదం సుజాత కృష్ణ ఇంట్లో సర్వే విధులు నిర్వహిస్తున్న రజిత టీచర్ ను కలిసి మాట్లాడడం జరిగింది. ఈ సందర్భంగా మంచాల మండలంలో టీచర్లు మాట్లాడుతూ ఒక్కొక్క ఇంట్లో సమాచారం సేకరించడానికి 40 నుంచి 50 నిమిషాల సమయం పడుతుందని సర్వే పనులు పూర్తి చేయుటకు సరిపడ సమయం ఇవ్వాలని అంటున్నారు.



# శ్రీ.శ్రీ.శ్రీ కురుమూర్తి స్వామి వారిని దర్శించుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి





**- మంత్రులు, ఎమ్మెల్యేలు**

**-కురుమూర్తి దేవస్థానం మరియు మన్యం కొండ ఆలయాల అభివృద్ధికి శంకుస్థాపన**

**- జెడ్పీ మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ...**

అక్షర విజేత ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో చీఫ్:

చిన్న చింతకుంట మండలం అమ్మపురం కురుమూర్తి స్వామి జాతర కు విచ్చేసిన రాష్ట్ర,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు దామోదర రాజనర్సింహ,రొడ్ల భవనాలు శాఖ మంత్రివర్యులు కోమటిరెడ్డి,వెంకటరెడ్డి,దేవరకద్ర ఎమ్మెల్యే జియంఆర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి,కురుమూర్తి స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జరిగిన సమావేశంలో రాష్ట్ర ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా సాగు నీటి ప్రాజెక్టులు పూర్తి చేస్తామని, ఒకవేళ సాగు నీటి ప్రాజెక్టులు పూర్తి చేయకపోతే చరిత్ర క్షమించదని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. విద్య వైద్యం మరియు ఉపాధి ఈ మూడు అంశాలపై పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు.గతంలో వలస జిల్లా గా పేరు తెచ్చుకున్న పాలమూరు కు వలస గా వచ్చిన కేసిఆర్ ను మహబూబ్ నగర్ నుంచి ఎంపిగా పంపితే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గా రెండు సార్లు పది సంవత్సరాలుగా ముఖ్యమంత్రి స్థానంలో ఉండి కూడా మహబూబ్ నగర్ జిల్లా అభివృద్ధికి తోడ్పాటు అందించలేదని, కేవలం ఆయన తన ప్రాంత అభివృద్ధికి మాత్రమే నిధులు మళ్ళించారని పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తర్వాత సైతం పాలమూరు జిల్లా వివక్ష కు గురైందని ఆ వివక్ష నుంచి



బయటపడేందుకు అరవై యేండ్ల తరువాత అవకాశం దొరికింది అని ముఖ్యమంత్రి అన్నారు. పాలమూరు ను అభివృద్ధి లో పరుగులు పెట్టించేందుకు, పాలమూరు యూనివర్సిటీ లో ఇంజనీరింగ్ మరియు లా కళాశాల ఏర్పాటుకు అనుమతి ఇచ్చామని, ఇక్కడ ఉన్న యువతకు నైపుణ్య శిక్షణలు అందించి, వారికి చక్కని భవిష్యత్తు అందించాలనే సంకల్పంతో ముందుకు సాగుతున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. పాలమూరు జిల్లా లోని మన్యం కొండ కురుమూర్తి స్వామి దేవాలయాల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ప్రతి గ్రామానికి, ప్రతి తాండాకు బిటి రోడ్డు నిర్మాణానికి ఉమ్మడి జిల్లా కలెక్టర్ లు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆయన ఆదేశించారు. అంతకు ముందు,కురుమూర్తి స్వామి దేవాలయం వద్ద 110 కోట్ల రూపాయలతో నిర్మించనున్న ఘాట్ రోడ్డు నిర్మాణపు పనులకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, తెలంగాణ రాష్ట్ర ప్లానింగ్ కమిషన్ ఉపాధ్యక్షులు జి.చిన్నారెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి,మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్ జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, జిల్లా ఎస్పీ డి జానకి మరియు అధికారులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పొంగులేటి పై పెరుగుతున్న అసంతృప్తి?

**-కందాళ ను గుర్తు చేసుకుంటున్న పాలేరు ప్రజలు?**

**-మాటలు తప్ప చర్యలు శూన్యమనే ఆరోపణలు?**


**-ఎన్నికలలో ... ఓ వైపు సుబ్లేడు ను మండలం మరోవైపు బచ్చోడు ను మండలం చేస్తామని హామీలు!**

అక్షర విజేత తిరుమలాయపాలెం





గతంలో ఎంపీగా , ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీని అప్రతిహత విజయాన్ని అందించిన వాడుగా జాతి గడించిన శ్రీనివాసరెడ్డి పై పాలేరు నియోజకవర్గ ప్రజలలో మెల్లమెల్లగా అసంతృప్తి పెరుగుతుందనే ఆరోపణ వినిపిస్తున్నాయి. ఇదే సమయంలో పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ను ప్రజలు గుర్తు చేసుకుంటున్నారు అనే విషయం సర్వత్రా వినిపిస్తోంది. పాలేరు నియోజకవర్గంలో తొలిసారిగా ఎమ్మెల్యేగా నిలబడ్డ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఘన విజయాన్ని అందుకున్నారు. కాగా ఎన్నికలకు సంబంధించి జరిగిన ప్రచార సమయంలో శ్రీనివాసరెడ్డి పాలేరు నియోజకవర్గ ప్రజలకు అనేక హామీలు ఇచ్చారు. ఆ హామీలు నెరవేర్చడంలో కానీ అభివృద్ధి పనులు చేపట్టడంలో కానీ ఆయన విఫలమయ్యారని విమర్శలు చెలరేగుతున్నాయి. ఇదే సమయంలో సామాన్య కార్యకర్తలకు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అందుబాటు లేకుండా పోయారని కూడా ఆరోపణలు బలంగా సాగుతున్నాయి. తన ఎన్నికల ప్రచార సమయంలో ఆయన సుబ్లేడు లో ... సుబ్లేడును మండల కేంద్రంగా , బచ్చోడు లో బచ్చోడు ను మండల కేంద్రంగా చేస్తామని హామీ ఇవ్వడం ఆనాడు విస్మయాన్ని కలిగించింది. పాలేరు ఎమ్మెల్యేగా అనంతరం మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన శ్రీనివాస్ రెడ్డి ఆనంతరం అటు సుబ్లెడును ఇటు బచ్చోడును మండల కేంద్రంగా చేస్తామని చెప్పిన హామీని విస్మరించారు. ఇంతవరకు బచ్చోడు ను గాని సుబ్లేడు ను గాని మండల కేంద్రంగా ప్రకటించలేదు. ఆ దిశగా ప్రయత్నాలు కూడా చేయలేదు. మాజీ ఎమ్మెల్యే కందాళ ఏదైనా చెబితే దాన్ని వెంటనే అమలు పర్చేవాడని ఈ సమయంలో పాలేరు ప్రజలు గుర్తు చేసుకుంటున్నారు. కేవలం ఎమ్మెల్యేగా ఉండి కందాళ అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టగా మంత్రిగా వ్యవహరిస్తూ కూడా శ్రీనివాస్ రెడ్డి అభివృద్ధి పనులు చేపట్టడంలో అంతగా ఖుషి చేయకపోవడం ఏమిటని ప్రజలు ప్రశ్నించుకుంటున్నారు. ఇటు పెళ్లిళ్లు అటు చావులు .... వంటి కార్యక్రమాలలో పాల్గొని కందాల ప్రజలకు అందుబాటులో ఉండేవారని పైగా తన వంతుగా వ్యక్తిగత సహాయ సహకారాలు అందిస్తూ తానున్నాననే భరోసాను ఇచ్చేవారని ప్రజలు గుర్తు చేసుకుంటున్నారు. శ్రీనివాసరెడ్డి కేవలం నాయకులకు మాత్రమే ప్రాధాన్యతను ఇచ్చి , వారి ఇళ్లలో వెళ్లడానికి పరిమితం అయ్యారని వాపోతున్నారు. అదేవిధంగా ఇతర హామీలు ప్రభుత్వపరంగా ఇచ్చిన వాటి విషయంలో కూడా పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అమలు చేయడంలో విఫలమయ్యారని ఆరోపణలు , విమర్శలను మూట కట్టుకుంటున్నారు. ఉన్నాయి. ఇటీవల దీపావళికన్న ముందు బాంబులు పేలుతాయి అన్న శ్రీనివాస్ రెడ్డి ప్రకటన సంచలనం కలిగించగా దీపావలి పోయి పక్షం రోజులు దాటిన బాంబులు పేలక పోవడానికి గుర్తు చేసుకుంటూ ప్రజలు




నవ్వుకుంటున్నారు. మరోసారి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మరో ప్రకటన చేస్తూ ...సమయం వచ్చినప్పుడు బాంబులు తప్పక పేలుతాయని అనడం పట్ల సీరియస్ గా ఎవరు తీసుకోవడం లేదు. ప్రజలకు బాంబులు కాదు అభివృద్ధి కావాలి కదా ఆ విషయంపై పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడితే బాగుంటుంది అని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. ఇలాగైతే కష్టమని వ్యాఖ్యానిస్తున్నారు. ప్రస్తుతం పెరుగుతున్న అసంతృప్తి పై శ్రీనివాసరెడ్డి దృష్టి సారించి , తాను చేసే పనుల తోనే మాట్లాడాలని ప్రజలు కోరుకుంటున్నారు. లేకుంటే వచ్చే ఎన్నికలలో ఓటమి తప్పదని ప్రజలు భావిస్తుండటం విశేషం.

# న్యాయస్థానంలో కేసులను దీర్ఘకాలికంగా వాయిదాలు వేసే పద్ధతి మానుకోవాలి







**-కేసులను పెండింగ్ లో ఉంచకుండా సత్వరమే పరిష్కరించాలి**

**-వికారాబాద్ జిల్లా తాండూరులో అడిషనల్ కోర్టు భవనాన్ని**

**- ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి నగేష్ భీమాపాక**

అక్షర విజేత, తాండూరు:

ప్రజల నుండి వచ్చే కేసులను పెండింగ్ ఉంచకుండా సత్వరమే పరిష్కరించే విధంగా న్యాయవాదులు చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర హై కోర్టు న్యాయ మూర్తి నగేష్ భీమాపక అన్నారు. ఆదివారం వికారాబాద్ జిల్లా తాండూర్ పట్టణంలో అడిషనల్ కోర్టు భవనము మరియు బార్ అసోసియేషన్ రూమ్ ను ప్రారంభించారు. బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయక కన్వేన్షన్ ఫంక్షన్ హాలు నందు ఏర్పాటు చేసిన సమావేశానికి హాజరై జ్యోతి ప్రజల్వన గావించారు. నేతాజీ స్కూల్ విద్యార్థులతో స్వాగతిస్తూ కృష్ణవేణి కాన్సెప్ట్ స్కూల్ విద్యార్థుల నృత్య ప్రదర్శన గావించారు. సమావేశం లో హైకోర్టు న్యాయమూర్తి భీమపాక నరేష్ మాట్లాడుతూ ప్రజలకు సత్వర న్యాయం, సమన్యాయం అందించాలని, అడ్వాకెట్ లు ఓపిక, సహనం తో ఉండి వృత్తి కి గౌరవం తేవాలని అన్నారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ కమిటీ సభ్యులు జడ్జి ని అపాయింట్మెంట్ చేయాలనీ, భావితరాలకు విశాలంగా ఉండేందుకు ఇంకా కొంత భూమి ఇప్పించవలసిందిగా కోరగా ప్రయత్నం చేస్తానని చెప్పారు. తన అనుభవం లో జరిగిన ఒక సంఘటన ను గుర్తు చేస్తూ ఒక కేసు పరిష్కార విషయం లో చాలా సార్లు వాయిదాలు వేయడం వలన వారు వృద్ధాప్యం లో వచ్చారని, అలాకాకుండా వచ్చినటు వంటి కేసులను వాయి దాలు వేయకుండా సత్వరమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.

## న్యాయమూర్తులకు సన్మానం

తాండూరు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హైకోర్టు న్యాయమూర్తి భీమపాక నగేష్, వికారాబాద్ జిల్లా న్యాయమూర్తి సున్నం శ్రీనివాస్ రెడ్డిలను సన్మానించారు. అదేవిధంగా తాండూరు సివిల్ జడ్జి న్యాయమూర్తి శివలీల, తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ వై స్ చైర్మన్ సునీల్ గౌడ్, రాష్ట్ర ప్రతినిధులను శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు.

## అనంతరం విద్యార్థుల ప్రదర్శన

వినాయక ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పట్టణంలోని నేతాజీ స్కూల్ విద్యార్థులు మరియు కృష్ణవేణి కాన్సెప్ట్ స్కూల్ విద్యార్థులు పలు ప్రదర్శనలు ఇచ్చారు. వేదిక వద్దకు హాజరవుతున్న న్యాయమూర్తులకు విద్యార్థులు గౌరవ వందనం సమర్పిస్తూ స్వాగతం పలికారు. అనంతరం హైకోర్టు న్యాయమూర్తి భీమపాక నగేష్ ముందు స్వాగత మరియు నృత్య ప్రదర్శన ఇచ్చారు. విద్యార్థుల ప్రదర్శనను హైకోర్టు న్యాయమూర్తి భీమపాక నగేష్ అభినందించారు. ఈ సమావేశంలో జిల్లా జడ్జి డాక్టర్. సున్నం శ్రీనివాస్ రెడ్డి, అడిషనల్ జిల్లా సెషన్స్ జడ్జి చంద్ర కిషోర్, సెక్రటరీ లీగల్ సర్వీస్ అథారిటీ సీతల్, శివలీల జూనియర్ సివిల్ జడ్జి తాండూర్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు అగ్గనూర్ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి, న్యాయవాదులు శ్రీనివాస్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, మఠం చంద్రశేఖర్, పాశం రవికుమార్, శ్రీనివాస్, సీనీయర్, జూనియర్ న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు. హైకోర్టు న్యాయమూర్తి రాకపట్ల పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

సార్ నమస్తే ఒక ఐదు ఫోటోలు వచ్చేటట్టు చూడండి సార్ తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి భీమపాక





## ముమ్మరంగా ఉపాధి హామీ గ్రామసభలు... ఏపీవో నాగభూషణం.

అక్షర విజేత, శంకర్ పల్లి



శంకర్ పల్లి మండలంలోని 2025 -2026 ఆర్థిక సంవత్సరానికి గాను ప్రణాళికలు సిద్ధం చేసి అన్ని గ్రామాలలో ఉపాధి హామీ గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు ఏపీవో నాగభూషణం తెలిపారు. ఇప్పటికే 13 గ్రామాలలో గ్రామసభలు పూర్తి అయ్యాయని గత నెల రోజులలో ఉపాధి హామీ బృందం టెక్నికల్ అసిస్టెంట్ ఫీల్డ్ ఆఫీసర్ బృందంగా ఏర్పడి గ్రామాలలో ఒక సంవత్సరానికి సరిపడ పనిని గుర్తించి నట్లు తెలిపారు. ఉపాధి హామీలో మొత్తం 220 పనులు కావలసినవారు ఆయా గ్రామపంచాయతీలలో కార్యదర్శులు ఫీల్డ్ అసిస్టెంట్లను సంప్రదించాలని నాగభూషణం తెలిపారు. ఈ కార్యక్రమంలో రావులపల్లి కలాన్ గ్రామ పంచాయతీ కార్యదర్శి, టి ఎ,లు, రైతులు, ఉపాధి హామీ కూలీలు, తదితరులు పాల్గొన్నారు.

## మొట్లపల్లిలో విషాదం బైక్ అదుపు తప్పి ఒకరి మృతి..మరొకరికి తీవ్రగాయాలు

**-గాయాల పాలైన వ్యక్తిని ఆసుపత్రికి తరలింపు**

అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిది:

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలం మొట్లపల్లి గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఎస్ఐ బి అశోక్ కథనం ప్రకారం మొట్లపల్లి గ్రామానికి చెందిన గాదం సతీష్ (38) అనే వ్యక్తి జమ్మికుంట ఎఫ్ సీ ఐ గోదాంలో హామాలీ పని చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడని, ఈ క్రమంలో రోజు మాదిరిగానే శనివారం పనికి వెళ్లి ఇంటికి తిరిగి వస్తున్న క్రమంలో తనతో పాటు పనిచేసే సిరిసేడు గ్రామానికి చెందిన రేణికుంట్ల రాజు అనునతని ఇంటివద్ద పెండ్లికి ముందు జరిగే కూరాల్ల పండుగకు హాజరై..





తనకు తమ్ముడి వరుసైన నూకల శ్యామ్ కు ఫోన్ చేసి రమ్మన్నాడని,.దీంతో శ్యామ్..దినేష్ అనే వ్యక్తితో సిరిసేడు గ్రామానికి వెళ్లారని, రాత్రి 11 గంటల సమయాన తిరిగి ఇంటికి వస్తున్న క్రమంలో సతీష్ నడుపుతున్న పల్సర్ టూ వెహికిల్ నం: %ూ%: 25-3627 గలదానిపై వెనకాల శ్యామ్ ను కూర్చోబెట్టుకొని మొట్లపల్లికి వస్తుండగా..మొట్లపల్లి గ్రామ శివారులోని చిలుకూరి దేవేందర్ రెడ్డి భూమి దగ్గరకు చేరుకునేసరికి సతీష్ అట్టి బైకును అతివేగంగా, అజాగ్రత్తగా రోడ్డు ప్రక్కన ఉన్న కల్వర్టును ఢీకొట్టగా..ఎగిరి కల్వర్టు మీద పడడంతో తలకు బలమైన గాయాలై సతీష్ అక్కడికక్కడే మృతి చెందాడని, వెనకాల కూర్చున్న శ్యామ్ కి తలకు, శరీరంలోని వివిధ భాగాలకు గాయాలు తగిలి కదలలేని పరిస్థితిలో ఉన్న అతనిని ఉదయాన అటువైపుగా వెళ్లిన బాటసారిలు చూసి 108 కు సమాచారం అందించడంతో అతనిని చిట్యాలలోని సివిల్ ఆసుపత్రికి తరలించినట్లు, మృతుడు సతీష్ భార్య రమాదేవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ అశోక్ తెలిపారు.

## శతాధిక వృద్ధుడు తిరపయ్య మృతి. నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు.

అక్షర విజేత బోనకల్ :



మండల పరిధిలోని చిరునోముల గ్రామానికి చెందిన శతాధిక వృదుడు ,కాంగ్రెస్ సీనియర్ నాయకులు తెల్లబోయిన తిరపయ్య (100) అనారోగ్యంతో ఆదివారం మృతిచెందారు. తిరపయ్య మృతదేహాన్ని మండల కాంగ్రెస్ నాయకులు సందర్శించి నివాళులర్పించారు. వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ తరపున ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తిరపయ్య కృషి చేశారని,వారి మృతి కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటని అన్నారు. వారి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. నివాళులర్పించిన వారిలో కాంగ్రెస్ యువ నాయకులు బిపి నాయక్,మాజీ సర్పంచ్ మూలకారపు రవి, మాజీ ఉపసర్పంచ్ ఆముదాల పుల్లారావు, గ్రామ శాఖ అధ్యక్షులు గూడా నర్సి శాస్త్రి, పార్టీ సీనియర్ నాయకులు పోగు కుటుంబరావు, మహిళా కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి చిర్ర ఆదిలక్ష్మి, యువజన కాంగ్రెస్ నాయకులు చావల రాజేష్, ఆముదాల వెంకటేష్, కార్తీక్ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నర్సిరెడ్డిని సన్మానించిన తెదేపా నాయకులు.



అక్షర విజేత బోనకల్ :

ఆదివారం హైదరాబాద్ ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్లో జరిగిన ఆడహాక్ కమిటీ సభ్యుల సమావేశం సందర్భంగా ఇటీవల ఎన్నికైన టిటిడి బోర్డు మెంబర్, టీటీడీపీ రాష్ట్ర నాయకులు నన్నూరి నర్సిరెడ్డిని ఖమ్మం పార్లమెంటరీ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం, పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. శాలువాతో ఘనంగా సన్మానించారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో మధిర అడహాక్ కమిటీ సభ్యులు దోమందుల సామేలు, రావుట్ల సత్యనారాయణ సీనియర్ నాయకులు గూడూరు వెంకటేశ్వర రెడ్డి,భాగం రమేష్, ఎల్బీనగర్ నియోజకవర్గం అడహకు కమిటీ సభ్యులు తాటికొండ స్వాతి చౌదరి, దేవరకొండ మోహన్ రావు, వరుకుంటి రవి, బి రాయప్ప తదితరులు ఉన్నారు.

## ఉల్లాసంగా.... ఉత్సాహంగా.. సందడిగా ఆర్యవైశ్య వన సమారాధన.



మండల కమిటీ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు కి ఘన సన్మానం.

అక్షర విజేత బోనకల్ : కార్తీకమాసం సందర్భంగా ఆదివారం ఆర్యవైశ్య వనసమారాధన మండల కేంద్రంలోని చిరునోముల గ్రామ సమీపంలో మామిడి తోటలో మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు చెడే వెంకటేశ్వరరావు, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఉల్లాసంగా ఉత్సాహంగా జరుపుకున్నారు. ఉదయం ఉసిరి చెట్టు వద్ద సత్యనారాయణ స్వామి వ్రతం నోములు కార్యక్రమం, మహిళలు పండు తాంబూలం నోముల కార్యక్రమం నిర్వహించారు. వన సమారాధన సందర్భంగా ఇటీవలే ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన పసుమర్తి చందర్రావును మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శాలువా లో ఘనంగా సత్కరించారు. చిన్నారులు మహిళలు వివిధ ఆటలతో సందడిగా చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం కార్యదర్శి కలవల బాబు, కోశాధికారి గుర్రం పూర్ణయ్య, ఆర్యవైశ్య సంఘం సభ్యులు,మిరియాల రవి పల్లబోతుల గోపి, తెల్లాకుల శ్రీనివాసరావు రంగా జనార్ధన్ సుగ్గల బ్రహ్మం,పుల్లఖండం నాగేశ్వరరావు,తదితరులు పాల్గొన్నారు

## కార్తీక పౌర్ణమి సందర్భంగా ఉచిత దీపారాధన కరపత్రం విడుదల



అక్షర విజేత నారాయణపేట/దన్వాడ

శ్రీశ్రీశ్రీ వృద్ధ మల్లికార్జున స్వామి దేవాలయం సంబట్ల తోట ధన్వాడ శివ స్వాములకు శివ భక్తులకు కార్తీకమాసము శుభాకాంక్షలు తెలుపుతూ కార్తీక పౌర్ణమి సందర్భంగా ఉచిత దీపారాధన కార్యక్రమాన్ని సంబంధించిన కరపత్రాలను ఆలయ అర్చకులు పటేల్ నరసింహులు విడుదల చేయడం జరిగింది.తేదీ 15వ తేది సాయంత్రం 6:30నిమిషాలకు. 2016 ఉచిత దీపారాధన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా. ఎమ్మెల్యే చిట్టెంపర్ణికా,రెడ్డి ముఖ్య అతిథులుగా మధుసూదన్ రావు,శైలేంద్రరావు,సుధీర్ కుమార్ రావు. ఆలయ ధర్మకర్తలు.ఇట్టి,కార్యక్రమంలో,పాల్గొంటారని ఆలయ అర్చకులు తెలిపారు ఈ కార్యక్రమంలో శివారెడ్డి,యాదేశ్ ఉష్ణప్ప లక్ష్మమ్మ మంగమ్మ అక్కమ్మ రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఇబ్రహీంపట్నం మున్సిపల్ మాజీ చైర్మెన్ భరత్ కుమార్ కు పితృవియోగం.

**-నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ నాయకులు.**



అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-

రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపల్ మాజీ చైర్మన్ కంబాలపల్లి భరత్ కుమార్ తండ్రి అనారోగ్య కారణంగాతీవ్ర అస్వస్థతకు గురై కన్నుమూశారు. కంబాలపల్లి యాదయ్య గ్రామీణ ప్రాచీన కళలు, కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షుడుగా పనిచేశారు. కంబాలపల్లి యాదయ్య కు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి, రాష్ట్ర నాయకులు క్యామ మల్లేష్, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మెన్ సత్తు వెంకటరమణారెడ్డి లు పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆకుల యాదగిరి, అల్వాల వెంకట్ రెడ్డి, మొద్దు అంజిరెడ్డి, చీరాల రమేష్, కర్నాటి రమేష్ గౌడ్, బహదూర్ నాయక్, పొట్టి శ్రీకాంత్, కాలె గణేష్, క్యామ శంకర్, రాజ్ కుమార్, కొంద్రు ప్రవీణ్, మహేష్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు...



అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి,:

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని ఆకినపల్లి, పర్లపల్లి, పెద్దకోమటిపల్లి, పోతుగల్, వేములపల్లి గ్రామాలల్లో పీఏసీఎస్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవ కార్యక్రమాలల్లో ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొని ప్రారంభించారు. అనంతరం ఆయా గ్రామాలల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ%ా% రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలల్లో విక్రయించాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు మండల నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఉండ్రుగొండను ప్రముఖ పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు కృషి

**- ఉండ్రుగొండ లక్ష్మినర్సింహ్మాస్వామి దేవాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ డాక్టర్ రామ్మూర్తియాదవ్**

అక్షర విజేత సూర్యాపేట్ ప్రతినిధి

ఉండ్రుగొండ శ్రీ లక్ష్మీనర్సింహ్మాస్వామి దేవాలయాన్ని ప్రముఖ పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు శాయశక్తులా కృషి చేస్తానని ఉండ్రుగొండ శ్రీ లక్ష్మీనర్సింహ్మాస్వామి దేవాలయ కమిటీ చైర్మన్ డాక్టర్ వూర రామ్మూర్తియాదవ్ అన్నారు. ఆదివారం దేవాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో దేవాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులుగా డాక్టర్ రామ్మూర్తియాదవ్, గౌరవాధ్యక్షులుగా డాక్టర్ ఆదుర్తి రామయ్య, ప్రధాన కార్యదర్శిగా మహేశ్వరం రవిచంద్రలు ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రకృతి రమణీయతతో వేల సంవత్సరాల చరిత్ర కలిగిన ఉండ్రుగొండ లక్ష్మీనర్సింహ్మాస్వామి దేవాలయం అభివృద్ధికి ఆమడదూరంలో ఉందన్నారు. ఉండ్రుగొండను అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర టూరీజం కార్పోరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి రెండున్నరకోట్ల రూపాయలు కేటాయించారని దీంతో ఉండ్రుగొండను అభివృద్ధి చేసేందుకు నూతన అభివృద్ధి కమిటీని ఎన్నుకున్నామని త్వరలో ఇతర కార్యవర్గాన్ని కూడా ఎన్నుకోవడం జరుగుతుందన్నారు. డిసెంబర్ వరకు అభివృద్ధి పనులు మొదలు పేట్టి జనవరిలో పెద్ద ఎత్తున మరిన్ని నిధులు తీసుకొచ్చి అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతామన్నారు. ప్రైవేట్ భాగస్వామ్యంతో అభివృద్ధి కోరుకొని అందుకు ఆలోచించే వారితో కమిటీని ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి టూరీజం అభివృద్ధిపై దృష్టి పెట్టారని ఆయనకు ముఖ్య అనుచరుడిగా ఉన్న రాష్ట్ర టూరీజం కార్పోరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి ద్వారా సూర్యాపేట నియోజకవర్గానికి మరిన్ని నిధులు



తీసుకొచ్చి ప్రముక పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. అందులో భాగంగానే సద్దుల చెరువు మినీట్యాంక్బండ్కు నిధులు కేటాయించి నూతనంగా డబుల్ బోట్లను తీసుకొచ్చామని ఇందులో పైన కింద ఒకేసారి 150మంది ప్రయాణించే అవకాశం ఉందన్నారు. ఉండ్రుగొండ ఆలయ అభివృద్ధికి రాజకీయాలకతీతంగా ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో ఆలయ ప్రధాన కార్యదర్శి మహేశ్వరం రవిచంద్ర, దేవిరెడ్డి రవిందర్రెడ్డి, రాచర్ల కమలాకర్, తండు శ్రీనివాస్ గౌడ్, ఆకారపు మురళీకృష్ణ తదితరులు ఉన్నారు.

# సర్వేను పకడ్బందీగా నిర్వర్తించాలి అడిషనల్ కలెక్టర్ గౌతంరెడ్డి





అక్షర విజేత మల్యాల కొండగట్టు

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ కుల సర్వేను మల్యాల మండలం రాజారాం గ్రామంలో ఆదివారం గౌతంరెడ్డి అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీ) పరిశీలించారు.ఎంపిడిఓ స్వాతి,ఎంపీఓ ప్రవీణ్,సంబంధిత సిబ్బందికి తగు సూచనలు జారీ చేస్తూ అన్ని గ్రామాలలో సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు.ముత్యాంపేట గ్రామంలో సర్వేను ప్రతేక అధికారి పరిశీలించారు.

# దళారులను నమ్మి మోసపోవద్దు ఎమ్మెల్యే జారె





అక్షర విజేత అన్నపురెడ్డిపల్లి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అన్నపురెడ్డిపల్లి మండలం గుంపెన గ్రామంలో జిసిసి ద్వారా వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, నియోజకవర్గ వ్యాప్తంగా కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఇబ్బంది చూసే బాధ్యత అధికారులదేనని తెలిపారు అలాగే తరుగు తేమశాతం విషయంలో రైతులకు నష్టం జరగకుండా పారదర్శకంగా కొనుగోలు జరపాలన్నారు రైతు సోదరులు ధాన్యాన్ని దళారులకు మధ్యవర్తులకు అమ్మి మోసపోవద్దని ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పిస్తు పండించిన ప్రతి గింజను కొంటుందని సన్న రకం ధాన్యానికి 500 రూపాయల బోనస్ అందించడంతోపాటు కొనుగోలు చేసిన ధాన్యానికి చెల్లింపులు వెంటనే చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని రైతులు గమనించి ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో విక్రయించాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం



అక్షర,విజేత:రఘునాథపల్లి

సభ్యత నమోదతో తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం యువ పురుషుడు నందమూరి తారక రామారావు ఆశయ సాధనలో జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు గారి సమక్షంలో 2024 మరియు 2026 వరకు తెలంగాణ రాష్ట్రంలో సభ్యత కార్యక్రమం ప్రారంభించబడినది అందులో భాగంగా జనగామ జిల్లా స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గా మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొక్క రామచంద్రయ్య సమక్షంలో మరియు ముఖ్య అతిథులు ఎడ్ల మల్లేశం ఉమ్మగొని నరసయ్య ఎండి జాంగిర్ మండల ప్రధాన కార్యదర్శి కొంగరి నర్సింగరావు వీరి సమక్షంలో నడిగొండ గ్రామం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మారపాక యాదగిరి మరియు గ్రామ ప్రధాన కార్యదర్శి కాడవైన భాస్కర్ గ్రామ సీనియర్ నాయకులు జ్యోతి లక్ష్మీనారాయణ మాల మల్లేశం బస్సాటి తానాజీ తోడి యాదగిరి కాటా శ్రీశైలం దేవర శ్రీశైలం బాలరాజ్ఎండి అఫ్జల్ సుధాకర్ శ్రీనివాస్ మరియు క్రియాశీల సభ్యులు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అభిమానులు సభ్యత నమోదు కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయడమైనది

## సమగ్ర కుటుంబ సర్వే కు ప్రజలు సహకరించాలి

అక్షర విజేత మరిపెడ:-



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేకు ప్రజలు సహకరించాలని మహబూబాద్ జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు జరుపుల విజయ్ నాయక్ ఇంటింటికి అధికారులతో తిరిగి బాల్య తండా గ్రామ పంచాయతీ నందు ప్రజలకు అవగాహన కల్పించారు. అదేవిధంగా అన్ని వర్గాల కుటుంబ సభ్యులు సహకరించాలని అన్నారు.సమగ్ర కుటుంబ సర్వేలతో సకల జనులకు మేలు జరుగుతుందని పేద బడుగు బలహీన వర్గాలకు తోడ్పాటునందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. బాల్య తండా గ్రామపంచాయతీలో వచ్చిన ఎన్యుమారేటర్లు సహకరించారు. ముఖ్యంగా అన్ని గ్రామాల్లో ప్రజలతో పాటు పట్టణాల్లో ఉన్న కుటుంబ సర్వే వివరాలు కూడా ఎన్యుమారేటర్లు అందించే విధంగా కృషి చేయాలని అన్నారు. ఈ సర్వే వివరాలకు రాష్ట్రవ్యాప్తంగా నిజమైన అర్హులకు లబ్ధి చేకూరుతుందని, డోర్నకల్ నియోజకవర్గంలో పేదలకు చేయూతనిచ్చేందుకు ప్రజా నేత ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ రామచంద్రనాయక్ ఆహోర్నిశలు కృషి చేస్తున్నారు. అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు మరిపెడ మండల ఆర్ ఐ శరత్ చంద్ర గౌడ్, గుగులోతు పాపాలల్, వీఆర్ఏ వినయ్ కుమార్, వారితో పాటు బాల్య తండా గ్రామపంచాయతీ ప్రజలు పాల్గొన్నారు.

# కార్మిక సమస్యల సాధనకై పోరాటాలకు సిద్ధం కండి.!

## - పి.సురేష్ తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ)రాష్ట్ర కార్యదర్శి.

అక్షర విజేత వనపర్తి ప్రతినిధి.

ప్రభుత్వ ఆసుపత్రులలో కాంట్రాక్ట్ పద్ధతిలో పని చేస్తున్న పారిశుధ్య సెక్యూరిటీ పేషంట్ కేర్ సూపర్వైజర్ కార్మికులు సమస్యల సాధనకై దశలవారీ సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ)రాష్ట్ర కార్యదర్శి సురేష్ పిలుపునిచ్చారు.ఏఐటీయూసీ 105వ ఆవిర్భావ మాసోత్సవాలలో భాగంగా ఆదివారం ఆత్మకూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న పారిశుధ్య సెక్యూరిటీ పేషంట్ కేర్ సూపర్వైజర్ కార్మికుల సమస్యలపై మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) నేతృత్వంలో కార్మిక సర్వేను నిర్వహించారు.ఈ సందర్భంగా పి.సురేష్ మాట్లాడుతూ.కనీస వేతన చట్టాలు ఉన్నా పారదర్శకత లేని విధానాలు,అలసత్వ పర్యవేక్షణలతో చట్టాలు దోపిడి వర్గాలకు చుట్టాలుగా మారి నీరుగారి పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.కార్మిక సర్వేలో కార్మికుల అనేక సమస్యలు వెలుగులోకి వస్తున్నాయని అన్నారు.కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ జివో 60 ప్రకారం వేతనాలు చెల్లించడం లేదని, పిఎఫ్ కార్మికుల వాటిలోనే యాజమాన్యం వాట కూడా చెల్లించినట్లు చూపిస్తున్నారని అన్నారు. ఏజెన్సీ నిర్వహణ తీసుకొని రెండు సంవత్సరాల గడుస్తున్న నేటికీ ఈఎస్ఐ కార్డులు కూడ ఇవ్వలేదని దీనితో ఈఎస్ఐ స్కీం కింద కార్మికుల అందవలసిన ఆరోగ్య భీమతో పాటు ఇతర సదుపాయాలకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆరు నెలలకు ఒకసారి కార్మికులకు యూనిఫామ్స్, భద్రత సామాగ్రి అందజేయాల్సి ఉన్న అందజేయడం లేదని చిరిగిన యూనిఫామ్ బట్టలతో కార్మికులు అగౌరవ పాలవుతున్నారని అన్నారు. ఆత్మకూర్ ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్ర శానిటరీ వెంకటయ్య ఏజెన్సీ నెలల తరబడి వేతనాలు చెల్లించకుండా పెండింగ్ లో ఉంచుతున్నారని ఇప్పటికే కార్మికులకు నాలుగు నెలల జీతాలు




చెల్లించలేదని అన్నారు. మూడు నెలల వేతనాలు చెల్లించకుండానే ఏజెన్సీ కాంట్రాక్టర్ చెల్లించినట్లు దబాయిస్తూ కార్మికుల కష్టార్జితాన్ని కొల్లగొట్టే కుట్రలు చేస్తున్నారని దీనిపై వైద్య ఆరోగ్యశాఖ అధికారులు సమగ్ర విచారణ జరిపే కార్మికులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.గుర్తింపు కార్డులు ఇవ్వాలని,ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి కార్మికులు బ్రాంచ్ ఏఐటీయూసీ మెడికల్ యూనియన్ నేతలు, కార్మికులు ఎండి సత్తార్ బాలకృష్ణ అరుణ్,బాలకిష్టమ్మ,పార్వతమ్మ చెన్నమ్మ, బాలకిష్టమ్మ, బాలరాజ్, శ్రీకాంత్, మైనోద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి దీక్షా స్వాములకు అన్నదానం



అక్షర విజేత మరిపెడ:-

మరిపెడ పట్టణ శివారులోని భ్రమరాంభ సమేత శ్రీ మల్లికార్జున స్వామి సహిత హరిహర పుత్ర అయ్యప్ప స్వామి ఆలయంలో నేటి నుండి మండల కాలం పాటు మాలాధారణ స్వాములకు అన్నదానం కార్యక్రమం ఉంటుందని ఆలయ చైర్మన్ కొంపెల్లి సురేందర్ రెడ్డి తెలిపారు.ఆదివారం ఆలయ కమిటీ సమావేశం నిర్వహించగా,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి పాల్గొని,అర్చకులు బుక్కమటం నవీన్ ఆద్వర్యంలో ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ మాట్లాడుతూ మండల కాలం కఠిన నియమాలు పాటిస్తూ దీక్షలు చేసే స్వాములకు ప్రతిరోజూ మధ్యాహ్నం పన్నెండున్నర గంటల నుండి అన్నదానం ఉంటుందన్నారు.నలభై ఒక్క రోజుల పాటు ఈ అన్నదానం కార్యక్రమం నిర్వహిస్తామని వివరించారు.ఈ కార్యక్రమంలో గోలి శ్రీనివాస్,వైస్ చైర్మన్ అలువాల ఉపేందర్,ప్రధాన కార్యదర్శి దుబ్బాక లక్ష్మారెడ్డి,కోశాధికారి వీరభద్రం,వల్లెం వీరాస్వామి,దూగుంట్ల వెంకన్న,మహేష్,వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# వెంకటేశ్వర్లు భౌతికయానికి నివాళులర్పించిన ఎమ్మెల్సీ తాత మధు

అక్షర విజేత తిరుమలాయపాలెం



మండల పరిధిలోని పిండిప్రోలు గ్రామానికి చెందిన తాత వెంకటేశ్వర్లు 78 సంవత్సరాలు శనివారం రాత్రి ఆకస్మికంగా మృతి చెందడంతో మృతి వార్త తెలుసుకున్న ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎమ్మెల్సీ తాత మధుసూదన్ మమతా హాస్పిటల్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ తాత వెంకట బాబు పిండిప్రోలు మాజీ సర్పంచ్ అంగడి వీరస్వామి మాజీ ఎంపీటీసీ పులిగుజ్జు వెంకటేశ్వర్లు సొసైటీ వైస్ చైర్మన్ చామకూర్ రాజు తాత రవీందర్ టిఆర్ఎస్ యూత్ నాయకులు చామకూరి శరత్ చామకూరి వెంకట్ విద్య కమిటీ చైర్మన్ పప్పుల ప్రసాద్ గౌతమీ విద్యాసంస్థల అధినేత కాంపాటి బాబురావు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు కమ్మ కోమటి నాగేశ్వరరావు దమ్మాయిగూడెం మాజీ సర్పంచ్ కూసు అప్పారావు పులు గుజ్జు వెంకటస్వామి రాయల రాజా ఎడ్లపల్లి నవీన్ టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు పరిక పల్లి శేఖర్ చామకూరి కిరణ్ గుర్రం అనిల్ తాత ప్రసాద్ తాత సునీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# ఐలాపూరం గ్రామంలో జనగణ కుటుంబ సర్వే బహిష్కరణ



## -ఐలాపూరం షడ్యూల్డ్ తెగ గ్రామపంచాయితీకి తారు రోడ్డు నినర్మించాలి.ఐలాపురం గ్రామస్థులు

అక్షర విజేత వాజేడు

ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలంలోని ఐలాపురం గ్రామంలో ఆదివారం రోజు గ్రామ పెద్ద మనుషుల ఆధ్వర్యంలో జనగణ కుటుంబ సర్వేని బహిస్కరించారు ఈసందర్భంగా ఐలాపురం మాజీ సర్పంచ్ మల్లెల లక్ష్మయ్య మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం 75సంవత్సరాలు గడుస్తున్నా మా గ్రామానికి ఎలాంటి తారు రోడ్డు నిర్మించకపోవాటం గతంలో పాలించిన ప్రభుత్వాలకు ఇప్పుడు పాలిస్తున్నా ప్రభుత్వాలకు సిగ్గుసేటు మరియు గిరివికాస పథకం ద్వారా బోర్లు దింపి 7సంవత్సరాలు గడుస్తున్నా ఆ బోర్లాకు మూడు తీగల కరెంట్ కరువైంది కాబట్టి మా గ్రామానికి సరైన మౌలిక సౌకర్యాలు కలిపించే వరకు ఈ కులగణ జనాభ సర్వేని జరగనివ్వమని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము ఈ కార్యక్రమంలో పెద్దమనుషులు కోడె సుధాకర్,చంద్రయ్య,మల్లేష్,బాలయ్యా,వెంకటయ్యా,పగిడయ్య,పేరెంటాలు సరస్వాతి,పార్వతి,పాపక్కా,సమ్మక్కా,సావిత్రి,యూత్ నాగేష్ లక్ష్మినారాయణ,సధానందం,ఆదినారాయణ,ప్రభాకర్ గ్రామస్తులు పాల్గొన్నారు

# ఏటూరునాగారంలో కూలిన ఇల్లు



## -బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మండల కాంగ్రెస్ నాయకులు.

అక్షర విజేత వాజేడు

ములుగు జిల్లా ఏటూరునాగారం మండల కేంద్రంలో ప్రమాదశావత్తు ఇల్లు కూలిపోయింది ఆదివారం రోజున పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి,స్త్రీ శిశు సంక్షేమ శాఖా మంత్రి వర్యులు ధనసరి అనసూయ సీతక్క సూచన మేరకు ఏటూరునాగారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిటమట రఘు ఆధ్వర్యంలో ఏటూరునాగారం మండల కేంద్రానికి చెందిన వావిలాల రవి ఇల్లు ప్రమాదవశాత్తు కూలిన విషయం తెలుసుకొని మండల కాంగ్రెస్ నాయకులు వెళ్లి ఎలా జరిగిందో తెలుసుకొని కుటుంబ సభ్యులను పరామర్శించారు. రానున్న ఇందిరమ్మ ఇండ్ల పథకంలో తప్పకుండా న్యాయం చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి వావిలాల ఎల్లయ్య,టౌన్ ఉపాధ్యక్షులు మామిడి రాంబాబు, వావిలాల పెద్ద ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటి సర్వే ను పరిశీలించిన తహసిల్దార్



అక్షర విజేత కొండపాక

కొండపాక మండలంలో పలు గ్రామాల్లో జరుగుతున్న సామాజిక,రాజకీయ కుల గణన ఇంటింటి సర్వే ను తహసిల్దార్ దిలీప్ నాయక్ ఆదివారం పరిశీలించారు.మండలంలోని వెలికట్ట గ్రామంలో సర్వేను ఆయన ఆదివారం పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆదివారం సెలవు రోజైనప్పటికి సర్వే జరుగుతుందన్నారు.ఇంటింటికి ఎన్యుమరేటర్లకు వెళ్లి సమాచారం సేకరించి నమోదు చేస్తున్నారన్నారు.ఇంటి వద్ద ఉండి వివరాలను అందించి సహకరించాలని పి ఏ సి ఎస్ డైరెక్టర్ సురేందర్ రావు తెలిపారు.

# అదుపుతప్పి కారు బోల్తా ముగ్గురికి గాయాలు

అక్షర విజేత కొండపాక



కొండపాక మండలం మర్పడగ శివారులో కారు అదుపుతప్పి ముగ్గురికి గాయాలైన సంఘటన ఆదివారం తెల్లవారుజామున జరిగింది. వివరాల్లోకి వెళ్తే.. హైదరాబాద్ కు చెందిన ముగ్గురు యువకులు వారి మిత్రుడైన కొండపాక మండలం సిరసనగండ్ల గ్రామానికి చెందిన సాయి గణేష్ ఇంటికి శనివారం రాత్రికి వచ్చారు.సాయిగణేష్ తో పాటు వచ్చిన ముగ్గురు తెల్లవారుజామున కారులో సిద్దిపేటకు వెళ్లి తిరిగి సిరిసినగండ్ల గ్రామానికి వస్తున్న క్రమంలో మర్పడగ శివారులో మలుపు వద్ద ఎదురుగా వస్తున్న లారీని తప్పించబోయి అదుపుతప్పి చెరువు కట్ట కిందికి దూసుకెళ్లింది. దాంతో కారులో ప్రయాణిస్తున్న సాయిగణేష్, రోహన్, రాహుల్ లకు తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం తెలుసుకున్న 108 అంబులెన్స్ సిబ్బంది మహేందర్, రమేష్ లు చేరుకొని ప్రథమ చికిత్స చేసి సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు.

# కాటంనేని రమేష్ కుమార్తె నిశ్చితార్థ వేడుక లో పాల్గొన్న మాజీ ఎంపీ నాము



అక్షర విజేత ఖమ్మం :-

ఖమ్మం కార్పొరేషన్, మామిళ్లగూడెం నందు అడ్వకేట్ కాటంనేని రమేష్ కుమార్తె మరియు గొంది శివ శంకర్ రావు కుమారుడు ఫణి రామ్ వివాహ నిశ్చితార్థ వేడుక ఆదివారం ఉదయం జరగగా ఈ వేడుకలో బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు పాల్గొని కాబోయే వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట మోరంపూడి ప్రసాద్ రావు, వట్టికొండ పాపారావు, జాగర్లమూడి రమేష్, మల్లెంపాటి రంజిత్, తన్నీరు రాము, పాల్వంచ రాజేష్, రేగళ్ల కృష్ణప్రసాద్, తాళ్లూరి హరీష్ తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

# నరేడ్లగూడెం ఎర్రమటి అక్రమ తవ్వకాలు నిర్బంధించాలంటున్న గ్రామ ప్రజలు



అక్షర విజేత షాబాద్:

షాబాద్ మండలం నరేడ్లగూడ గ్రామంలో అక్రమంగా ఎర్రమట్టి తవ్వకాలు జోరుగా కొనసాగుతున్నాయని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రెవెన్యూ మరియు పోలీస్ అధికారులు చూసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోవడంలేదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామంలోని ఒక ప్రధాన నాయకుడి ఆధ్వర్యంలోనే ఈ తవ్వకాలు జరుగుతున్నాయని గ్రామ ప్రజలు చెబుతున్నారు. ఎన్ని సార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా స్పందన లేకుండా వారు నిష్క్రియంగా ఉన్నారని ఆరోపిస్తున్నారు.పోలీసులు మరియు అధికారులు ముడుపులు తీసుకుంటున్నారని, అందుకే చర్యలు తీసుకోవడంలేదని గ్రామ ప్రజలు అనుమానం వ్యక్తం చేశారు. ఈ అక్రమ తవ్వకాలు వారి భూములకు, భవిష్యత్తు ప్రయోజనాలకు తీవ్ర నష్టం కలిగిస్తున్నాయని వారు అందోళన చెందుతున్నారు . వెంటనే ఈ ఎర్రమటి దందాలను అరికట్టాలని, అలాగే ఇలాంటి సమస్యలకు సహకారం అందించవద్దని గ్రామ ప్రజలు ప్రభుత్వ అధికారులను విజ్ఞప్తి చేస్తున్నారు.

# బిఆర్ఎస్ పార్టీ నాయకుడిపై దాడి

అక్షర విజేత మరిపెడ:-



కురివి మండలం నల్లెల్ల గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు నిమ్మలగంటి కృష్ణమూర్తి పై ఆదివారం కాంగ్రెస్ పార్టీ నాయకుడు దాడి చేయడం గ్రామంలో కలకలం రేపింది వచ్చే గ్రామ పంచాయతీ ఎలక్షన్లలో బిఆర్ఎస్ పార్టీ తరఫున పోటీ చేయొద్దు అంటూ హుకుంజారీ చేస్తూ కళ్ళకెక్కిన అధికార బలం చూపిస్తూ వచ్చే గ్రామ పంచాయతీ ఎలక్షన్లలో నువ్వు పోటీ చేస్తే వీపు పగులుతుంది అంటూ మితిమీరిన ఆవేశంతో నల్లెల్ల గ్రామ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు నిమ్మలగంటి కృష్ణమూర్తి పై కాంగ్రెస్ నాయకుడు బండి మల్లయ్య దాడి చేసి తల పగలగొట్టాడు. ఈ ప్రజాస్వామ్య దేశంలో పోటీ చేసే అధికారం లేదా? పోటీ చేయవద్దు అంటూ వార్నింగులు ఇచ్చుకుంటూ దాడి చేయడం ప్రజాస్వామ్యంలో ఎంతవరకు సమంజసం.? రాజ్యాంగం కల్పించిన హక్కుతో ఎవరైనా పోటీ చేసుకోనవచ్చు. తలకెక్కిన అధికార బలం చూపిస్తూ పోటీ చేస్తే దెబ్బలు పడతాయంటూ రౌడీయిజం చేసి దాడి చేయడం పట్ల ప్రజలు మండిపడ్డారు.

# ఎలాంటి తప్పులు దొర్లకొండ సర్వేను విజయవంతంగా పూర్తిచేయాలి



అక్షర విజేత గద్వాల్ ప్రతినిధి

గద్వాల రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే ప్రక్రియలో ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ ఎలాంటి తప్పులు దొర్లకొండ సర్వేను విజయవంతంగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ బి. యం. సంతోష్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆదివారం గద్వాల మండలంలోని కుర్వపల్లి గ్రామంలో జరుగుతున్న సమగ్ర కుటుంబ సర్వే తీరును కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. సమగ్ర కుటుంబ సర్వే ఫారంలోని ప్రతి ప్రశ్నకు తప్పనిసరిగా సమాధానం ఉండాలని, పూర్తి అవగాహన చేసుకుని ఫారం నింపాలని అధికారులకు సూచించారు. సమగ్ర ఇంటింటి సర్వేలో ప్రతి కుటుంబానికి సంబంధించిన వివరాలను పక్కాగా నమోదు చేయాలని అన్నారు. సర్వే నేపథ్యంలో ప్రజలకు అనేక సందేహాలు వస్తుంటాయని, ప్రజల నుండి వచ్చిన సందేహాలను నివృత్తి చేసుకుంటూ ముందుకు సాగాలన్నారు. సర్వే ప్రక్రియలో ప్రజల పట్ల ఎన్యుమరేటర్లు బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. సర్వే కొరకు 56 అంశాలు ఉన్నాయని ప్రజల నుండి ఖచ్చితమైన సమాచారం సేకరణతో నమోదులు చేయాలన్నారు. విధులలో అధికారులు ఎలాంటి అలసత్వం వహించకుండా సర్వేని కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, ఎంపీడీవో ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# సోమవారం ప్రజావాణి కార్యక్రమం రద్దు

## -జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్



**అక్షర విజేత : మహబూబాబాద్ ప్రతినిధీ**

సమగ్ర కుటుంబ సర్వే నేపథ్యంలో సోమవారం నిర్వహించే ప్రజావాణి రద్దు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆదివారం ఒక ప్రకటన లో తెలిపారు.జిల్లాలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే - సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే సందర్భంగా ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి ని రద్దు చేయడం జరిగిందనీ అన్నారు.సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో ప్రజలు సిబ్బందికి సహకరించి సమగ్ర సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.సోమవారం నిర్వహించే ప్రజావాణి రద్దు చేయడం జరిగిందనీ, ప్రజలు దీనిని గమనించి కలెక్టరేట్ కార్యాలయానికి రావద్దని ఆయన ఒక ప్రకటన లో తెలిపారు.

# హెల్మెట్ లేకుండా ద్వి చక్ర వాహనాలు నడిపితే జరిమానాలు తప్పవు ట్రాఫిక్ ఎస్సై రామచంద్రుడు

**అక్షర విజేత గద్వాల్ ప్రతినిధి**

జోగులాంబ గద్వాల జిల్లా ఇటీవల కాలంలో గద్వాల పట్టణంలోనే ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్నాయనీ గుర్తించడం జరిగింది.రోడ్డు ప్రమాదాల వల్ల ద్విచక్ర వాహనాలు నడిపేవారు ఎక్కువగా ప్రమాదాలకు గురవుతున్నారు దీనివల్ల వాళ్ళ వారి కుటుంబాలు క్షోభిస్తున్నాయి .పై అధికారుల సూచనల మేరకే మేము జరిమానాలు వేస్తున్నాం.మీరు పెట్టుకునే హెల్మెట్ మీ ప్రాణాలకు రక్షణ కల్పిస్తుండగా మరొకవైపు బయటకు వెళ్లిన మీకోసం ఎదురుచూసే మీ కుటుంబాలకు రక్షణ కవచం లాంటిది.ద్విచక్ర వాహనదారులందరూ కచ్చితంగా హెల్మెట్ ధరించి మీ ద్విచక్ర వాహనం నడపాలని ప్రజలకు సూచిస్తున్నాం గద్వాల పట్టణ ట్రాఫిక్ ఎస్సై రామచంద్రుడు

# జర్నలిస్ట్,వైఆర్ టీవీ రంజిత్ అక్రమ అరెస్టును ఖండించిన నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది

**అక్షర విజేత నర్సంపేట/**





నర్సంపేట నియోజకవర్గ,దుగ్గొండి మండలం తొగర్రాయి గ్రామనికి చెందిన వైఆర్ టీవీ జర్నలిస్టు రంజిత్ నిజాన్ని నిర్భయంగా మాట్లాడితే తప్పు ఏంటి, రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అనే స్థాయిని మరిచి అసభ్య పదజాలం వాడుతున్నాడు,అయన మీద ఎలాంటి కేసులు పెట్టాలి, ఎ విధంగా శిక్షించాలి.ప్రశ్నించేవారు అంటే రేవంత్ రెడ్డికి ఎందుకంత భయం,రాష్ట్రంలో ఎవరు ప్రశ్నించిన వాళ్లపై అక్రమ కేసులు పెడుతూ,దాడులు చేస్తున్నారు.మీ 11 నెలలో పాలనలో ఎంతోమంది జర్నలిస్టుల పైన అక్రమ కేసులు నిత్యం కృత్యమయ్యాయి.ముఖ్యమంత్రి చేసే దద్దమ్మ పనులను నిల దీసినందుకే రజిత్ ను నిర్బంధించారు.వెంటనే రంజిత్ ను విడుదల చేయాలి, అక్రమ కేసులను ఎత్తివేయాలి.

# కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ ను కలిసిన చాట్రాతి



**అక్షర విజేత జీలుగుమిల్లి,**

కేంద్రమంత్రి శ్రీనివాస వర్మను భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యదర్శి చాట్రాతి ప్రసాద్ ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. జంగారెడ్డిగూడెంలో జరిగిన క్షత్రియ వన సమారాధనకు శ్రీనివాస్ వర్మ విచ్చేశారు. ఈ సందర్భంగా స్థానిక నేత ఎం ఎస్ ఆర్ ఇంటివద్ద చాట్రాతి కలిశారు. ఈ సందర్భంగా చాట్రాతి ప్రసాద్ మాట్లాడుతూ పలు ప్రజా సమస్యలను, రైతాంగ సమస్యలను కేంద్ర మంత్రి దృష్టికి తీసుకు వెళ్లినట్లు తెలిపారు. ఇందుకు కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ సానుకూలంగా స్పందించారని చాట్రాతి తెలిపారు. ఈయన వెంట బిజెపి నాయకులు పైడిమర్ల కోటిరెడ్డి ఉన్నారు.

# అజిత్ సీడ్ సన్న రకం వరి సాగులో అధిక లాభాలు కంపెనీ జేడ్ ఏం ఇంద్రసేన రెడ్డి





**అక్షర విజేత నర్సంపేట/అజిత్**

తృప్తి సన్న రకం సాగుతో అధిక దిగుబడి వచ్చి ఆర్థిక లాభం చేకూరుతుందని కంపెనీ జేడ్ ఏం ఇంద్రసేనారెడ్డి పేర్కొన్నారు. ఖానాపూర్ మండలంలోని మనుబోతుల గడ్డ గ్రామంలో ఆబోతు రవికుమార్ అనే రైతు పొలంలో అజిత్ తృప్తి అనే రకంపై క్షేత్ర ప్రదర్శన చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జోనల్ మేనేజర్ ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ ఈ రకం విత్తనం తెగుళ్లని తట్టుకొని ఎక్కువ పిలకలతో అధిక దిగుబడి ఇస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కంపెనీ జెడ్ ఎమ్ ఇంద్రసేనారెడ్డి ఏరియా మేనేజర్ టి సురేష్ డిస్టిక్ మేనేజర్ జి భాస్కర్ సిహెచ్ శ్రీనివాస్ కంపెనీ డిస్ట్రిబ్యూటర్లు డీలర్లు పాల్గొన్నారు

# రాజన్న సిరిసిల్ల జిల్లా ఆర్య వైశ్య సంఘం (మహాసభ ) జిల్లా కార్యాలయం ప్రారంభించిన అల్లాడి రమేష్







**అక్షర విజేత వేములవాడ**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఆర్య వైశ్య సంఘం జిల్లా కార్యాలయం వేములవాడలో ఆదివారం రోజున సిరిసిల్ల సెస్ మాజీ చైర్మన్ అల్లాడి రమేష్ ప్రారంభించారు. జిల్లా అధ్యక్షుడు బస్సు దశరథ%శీ% వేములవాడ లోని మెయిన్ రోడ్ లో కేదారేశ్వర టెంపుల్ దగ్గర ఉన్న జిల్లా మహాసభ కార్యాలయం ను ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి, రిబ్బన్ కట్ చేసి ఆఫీస్ ను ప్రారంభించారు. కార్యక్రమం లో భాగంగా జిల్లా అధ్యక్షులు బుస్సా దశరథం మాట్లాడుతూ ఈ నెల 24 వ తేది ఆదివారం రోజున ప్రమాణ స్వీకారం కార్యక్రమం ఉంటుందని ప్రతి ఒక్కరూ పాల్గొనాలని పిలుపు నిచ్చారు, అలాగే జిల్లా ఆర్య వైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి , కొత్తపెల్లి శ్రీనివాస్ ను, జిల్లా కోశాధికారి , చీకోటి నాగరాజు ను నియమించి వారికి నియామక పత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమం లో ప్రముఖ వైద్యులు డాక్టర్ కోటగిరి మనోహర్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా మాజీ అధ్యక్షులు చీకోటి శ్రీహరి, మాజీ మండల అధ్యక్షులు చీకోటి నరహరి, పట్టణ ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు సిద్ధం శెట్టి వేణు, %యా==ఖ% నిత్యన్న సత్రం రినోవేషన్ కమిటీ చైర్మన్ నగుబోతు రవీందర్, కోశాధికారి కటుకం కిషన్, జిల్లా రైస్ మిల్లర్ ల సంఘం అధ్యక్షులుపబ్బనాగరాజు, సిరిసిల్ల పట్టణ ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు కటుకం సత్తయ్య తో పాటు వేములవాడ, సిరిసిల్ల, బోయినపల్లి, రుద్రంగి, ఎల్లారెడ్డిపేట, ఇల్లంతకుంట మండలాలనుండిపురప్రముఖులు, వైశ్య సంఘం నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# డీసీఎం వ్యాన్ ఆటో డి పలువురికి గాయాలుసహాయక చర్యలు చేసిన మంత్రి పొన్నం







**అక్షర విజేత కొండపాక**

సిద్ధిపేట జిల్లా కుకునూరుపల్లి మండలం రామచంద్రపుర్ వద్ద ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో పలువురికి గాయాయ్యాయి.అటుగా వెళ్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్ గమనించి ప్రమాదం జరిగిన తీరు ను పరిశీలించి సహాయక చర్యలు చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి.కుకునూరుపల్లి మండలం రామచంద్రాపుర్ వద్ద డీసీఎం వ్యాన్ ను ఆటో వెనక నుండి ఢీకొట్టడంతో పలువురికి గాయాలయ్యాయి.అటుగా వెళ్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్ వెంటనే ప్రమాదాన్ని గ్రహించి క్షతగాత్రులను పరిశీలించి అంబులెన్స్ లో ఆసుపత్రికి తరలించారు.క్షతగాత్రులతో పోలీస్ సిబ్బందిని హాస్పిటల్ కి పంపించారు.గజ్వేల్ కాంగ్రెస్ నాయకులను హాస్పిటల్ కి వెళ్లి క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అదేవిధంగా చూడాలని సూచించారు.ప్రమాద బాధితులకు మంచి వైద్యం అందించాలని డాక్టర్ల తో పోన్ లో మాట్లాడారు..గాయపడ్డ బాధితులకు ధైర్యంగా ఉండాలని సూచించారు..

# చేర్యాల నిరుపేదలకు సిఎంఆర్ఎఫ్ ఎల్ఓసి నీ అందజేసిన నాగపురి కిరణ్ కుమార్

**అక్షర విజేత, కొమురవెల్లి:**

చేర్యాల మండలం కడవేర్గు, చిట్యాల గ్రామాల నిరుపేద ముదిరాజ్, దళిత సామాజిక వర్గ కుటుంబాలకు దాదాపు 4 లక్షల రూపాయల రెండు ఎల్ఓసి లను అందజేసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ జనగామ నియోజకవర్గం చేర్యాల మండలం కడవేర్గు గ్రామ నిరుపేద ముదిరాజ్ సామాజిక వర్గ కుటుంబానికి చెందిన జంగ ఆశయ్య రోడ్డు ప్రమాదంలో కాలుకు తీవ్ర గాయం కావడంతో నడవలేని పరిస్థితుల్లో ఉండగా కాలుసర్జరీకి. అలాగే చేర్యాల మండలం చిట్యాల గ్రామ నిరుపేద దళిత సామాజిక వర్గ కుటుంబానికి చెందిన నాగారం పోశయ్య కు కాలుకు తీవ్రమైన ఇన్ఫెక్షన్ కావడంతో ఇద్దరి చికిత్సలకు పెద్దమొత్తములో డబ్బులు అవసరంపడగా నిరుపేదలు కావడంతో, స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ వెంటనే బీసీ సంక్షేమ రవాణ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించి ఇద్దరికీ చెరో రెండు లక్షల రూపాయల ఎల్ఓసి లను మంజూరు చేయించారు. అట్టి ఎల్ఓసి మంజూరు పత్రాలను భాదిత









కుటుంబసభ్యులకు వారి గ్రామంలో నాగపురి కిరణ్ కుమార్ అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు మాట్లాడుతూ సిఎంఆర్ఎఫ్ ఎల్ఓసి ని మంజూరు చేయించిన మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు అలాగే నాగపురి కిరణ్ కుమార్ గారికి ధన్యవాదాలు తెలిపారు. కడవేర్గు గ్రామం నుండి చేర్యాల మాజీ మండల అధ్యక్షులు అది శ్రీనివాస్, గ్రామశాఖ అధ్యక్షుడు బాగోతం బాలచందర్, యూత్ అధ్యక్షుడు నిరటి విజయ్, మాజీ టెంపుల్ డైరెక్టర్ తాళ్లపల్లి రమేష్, నాయకులు సుదర్శన్, షఫీ, ముత్తయ్య, బస్స శ్రీనివాస్, నాజర్, తడెం రమేష్, వినీత్, లింగారెడ్డి, శివ, నరేందర్, జల్లి వేణు, నౌషాద్, కనకయ్య, బయ్యర్పు అంజి, అరుట్ల లింగం, గదరాజు నరేష్, గదరాజు సురేందర్, అనిల్, పిట్టల స్వామి, ఎర్రబోయిన వెంకట్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు. చిట్యాల గ్రామ కార్యక్రమములో మండల మాజీ అధ్యక్షుడు అది శ్రీనివాస్ నియోజకవర్గ ఓబీసీ సెల్ చైర్మన్ జానకి స్వామి, గ్రామ శాఖ అధ్యక్షులు యాదగిరి, మోకు మల్లారెడ్డి, శ్రీకాంత్, దయల రాజు, ఆశయ్య, జానకి వెంకటేష్, బంజూరు జనార్ధన్, ఎల బాలయ్య, పి ఆంజనేయులు, సుధాకర్, మల్కని అంజయ్య, కరుణాకర్, దేవయ్య, పార్థసారథి, సాయిలు, మహేందర్, సంజీవులుతదితరులుపాల్గొన్నారు.

# కష్టం ఉందంటే కమ్యూనిస్టులు గుర్తుకొస్తారు






**-తెలంగాణ రాష్ట్ర సిపిఎం ప్రధాన కార్యదర్శి తమ్మినేని వీరభద్రం**

**-భారీగా మండల కేంద్రంలో సిపిఎం పార్టీ నాయకుల ర్యాలీ**

**అక్షర విజేత వీపనగండ్ల:**

వీపనగండ్ల మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించిన సిపిఎం పార్టీ మూడవ జిల్లా మహాసభలో తెలంగాణ రాష్ట్ర సిపిఎం పార్టీ ప్రధాన కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రజలకు కష్టం వచ్చిందంటే ముందుగా కమ్యూనిస్టు పార్టీల వైపు చూస్తారని ప్రజలు ఎలాంటి సమస్యలు ఎదుర్కొంటున్న ముందుండి పోరాడే ఏకైక పార్టీ సిపిఎం పార్టీని గుర్తు చేశారు. ప్రజా సమస్యలు పరిష్కారమయ్యే వరకు అలుపెరుగని పోరాటం చేసి ఏకైక పార్టీ సిపిఎం అని అన్నారు. తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరోగ్య పథకాలను అమలు చేయలేకపోయారని వెంటనే ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం హైడ్రా పేరుతో బడా బాబులు అక్రమంగా నిర్మించిన నిర్మాణాలు కూల్చడం మంచిది కానీ ఎంతో కష్టపడి పైసా పైసా కూడా పెడుతూ నిర్మించుకున్న పేద మధ్యతరగతి ఇళ్లను కూల్చడం సబబు కాదని తెలిపారు. అక్రమ నిర్మాణాలకు అనుమతి ఇచ్చిన అధికారులను వదిలేసి పేద మధ్యతరగతి కుటుంబాలను రోడ్డుపాలు చేయడం మంచిది కాదని అన్నారు. అక్రమ నిర్మాణ లకు బాధ్యులైన అధికారులను వెంటనే చట్టపరంగా శిక్షించాలని కోరారు. మూసి నది ప్రక్షాళన పేరుతో మూసి నదిని సుందరవదనంగా తయారు చేస్తున్నదు మంచిదే కానీ మూసీ నది చుట్టూ బ్రతుకుతున్న పేద, మధ్య తరగతి ప్రజల పరిస్థితి ఏమిటని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. 50, 70 ఏళ్ల కిందట నిర్మించిన నాగార్జునసాగర్ ప్రాజెక్టు కోసం భూములు కోల్పోయిన ఎస్టీ ప్రజలకు ఇప్పటివరకు నష్టపరిహారం ఇవ్వలేదని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న అని చెప్పుకుంటున్న కుల గణన లెక్కింపును అఖిలపక్ష పార్టీలతో సమావేశం ఏర్పాటు చేసి దిశ నిర్దేశం చేసి ఉంటే బాగుంటుందని ప్రభుత్వానికి తెలిపారు. గతంలో ముఖ్యమంత్రిగా 10 సంవత్సరాలు పనిచేసిన కేసీఆర్ చేసిన ప్రజా వ్యతిరేక పనులను మరియు ఆకర్షణీయమైన పథకాలు పెట్టడమే కానీ అమలు చేయలేదని, దళిత బంధు, బీసీ బందు, మైనార్టీ బందు అని చివరికి కెసిఆర్ తన ప్రభుత్వాన్ని పార్టీని బందు చేసుకోవాల్సిన అవసరం ఏర్పడిందని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అదేవిధంగా చేసుకోవాల్సిన అవసరం ఏర్పడే అవకాశం ఉందని ఎద్దేవా చేశారు. రామగుండం ప్రాజెక్టు కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో తీసుకుంటున్నప్పుడు కనీసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపక్ష పార్టీలను గాని అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయలేదని ఇది ప్రజాస్వామ్యంగా మంచి పద్ధతి కాదని అన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని మార్చాలని ప్రయత్నం చేస్తుందని దీన్ని వ్యతిరేకించాల్సిన బాధ్యత భారతదేశంలోని ప్రతి పౌరుని మీద ఉందని అన్నారు. బిజెపి ప్రభుత్వం ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా మెజారిటీ లేకపోయినా ఎంపీ ఎమ్మెల్యేల తో కుమ్మక్కై ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని ఇది ప్రజాస్వామ్య భారతదేశానికి మంచి పద్ధతి కాదని అన్నారు. ఇలాంటి దుర్మార్గమైన పరిపాలన చేసేది ఒక బీజేపీ ప్రభుత్వం అని తొందరలోనే బిజెపి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు. అంబానీ అదానీ లకు దేశ సంపదను మొత్తం కట్టబెడుతున్నారని, రైతులకు మాత్రం రుణమాఫీ చేయడం చేతకాని కేంద్ర ప్రభుత్వం, కార్పొరేట్ సంస్థలకు మాత్రం లక్షల కోట్లు రూపాయలు మాఫీ చేస్తుందని అన్నారు. విద్యా వ్యవస్థను ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉందని ప్రైవేట్ విద్యాసంస్థలు ఇంజనీర్ కావాలంటే కోటి రూపాయలు, వైద్యులు కావాలంటే 20 కోట్ల రూపాయలు ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఉందని, పేద మధ్యతరగతి విద్యార్థులు ఆర్థిక పరిస్థితి సరిగా లేక చదువులకు దూరమవుతున్నారని తెలిపారు. కొల్లాపూర్ నియోజక వర్గం ఉద్యమాలకు పుట్టినిల్లు అని ఈ ప్రాంతాల నుండి ఎంతోమంది ప్రజల కోసం తమ ప్రాణాలను కోల్పోయి అమరులయ్యారని గుర్తు చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలను మార్చుకోకపోతే ప్రజలను కలుపుకొని పోరాటం చేస్తామని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ, కిల్లె గోపాల్, సిపిఎం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి జబ్బార్, మండల ప్రధాన కార్యదర్శి డి బాల్ రెడ్డి, మేకల ఆంజనేయులు, పుట్ట ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## హామీలను వెంటనే అమలు చేయాలి సి.పి.ఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు






**-ఉత్సాహపూరితంగ సిపిఎం వన్ టౌన్ మహాసభలు**

**అక్షర విజేత ఖమ్మం:**

ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి అని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు అన్నారు. ఆదివారం నాడు జరిగిన సిపిఎం పార్టీ వన్ టౌన్ మహాసభల ప్రారంభ సూచికంగా అరుణ పతాకాన్ని పార్టీ సీనియర్ నాయకులు కామ్రేడ్ వ%శీ%జాకు లక్ష్మీనారాయణ ఆవిష్కరించారు. జాతీయ కార్యదర్శి చిత్రపటానికి నున్న నాగేశ్వరరావు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం షేక్ బేగం, చిన్న శ్రీనివాస్, కురపాటి శ్రీను అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వం పది నెలలు గడుస్తున్న రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాల్సిన ఆరు గ్యారెంటీలు అమల్లో పేదలకు గృహ నిర్మాణ పథకం వితంతువులు, వృద్ధులు వికలాంగులు పెన్షన్లు పెంపుదల ఊసే లేదన్నారు డబల్ బెడ్ రూమ్ దళిత బంధు ఇతర సంక్షేమ పథకాలు అమలు వైఫల్యం వల్లే కేసీఆర్ ప్రభుత్వం ను. ఎన్నికల్లో ఓడించారని కాంగ్రెస్ ప్రభుత్వం కూడా పేదలకు ప్రాధాన్య తేవడం లేదని అన్నారు. క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యలను గుర్తించి ప్రజలను కదిలించి పోరాటాలకు సిద్ధం కావాలని అన్నారు. అనంతరం సిపిఎం వన్ టౌన్ కార్యదర్శి ఏం ఏ జబ్బార్ నివేదికను ప్రవేశపెట్టారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్, మున్సిపల్ మాజీ చైర్పర్సన్ అఫ్రోజ్ సమిన, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కళ్యాణ%శీ% వెంకటేశ్వర రావు, వై విక్రం, జిల్లా కమిటీ సభ్యులు ఏం ఏ జబ్బార్, ఎస్ నవీన్ రెడ్డి, తిరుపతి రావు, యర్రా శ్రీనివాస్, మీరా సాహెబ్, విష్ణు వర్ధన్, బషిరుద్దీన్, ఉపేందర్, నాయకులు మోటమర్రి జగన్మోహన్రావు, ఏఎస్ కుమార్, యాదగిరి, గట్టగిరి, నాగరాజు, కిరణ్ తదితరులు పాల్గొన్నారు. సిపిఎం వన్ టౌన్ కార్యదర్శిగా షేక్, నాగుల మీరా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 22 మందితో నూతన మండల కమిటీని ఏర్పాటు చేశారు.

### తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేసి

## అదే రోజు రవాణా చేపట్టాలి . జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**అక్షర,విజేత:రఘునాథంపల్లి**

మండలంలోని కోమల్ల గ్రామంలో ఆదివారం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పర్యటించి ఐ.కె.పి. ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రంను, గ్రామంలో చేపడుతున్న సమగ్ర కుటుంబ సర్వే తీరును పరిశీలించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రికార్డ్ లను పరిశీలించారు. రైతులు సమర్పించిన పత్రాలను పరిశీలిస్తూ కేంద్రానికి ధాన్యం తీసుకు వచ్చిన ప్రతి రైతు వద్ద ముందుగానే కావాల్సిన పత్రాలు తీసుకోవాలని, తేమ శాతం వచ్చే వరకు రైతు ధాన్యం పరిశీలిస్తూ రైతు ఎదురుగానే తేమ శాతం నమోదు చేయాలన్నారు.తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని తక్షణమే కొనుగోలు చేసి అదే రోజు రవాణాకు చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఏ రోజు వచ్చిన ధాన్యాన్ని అదే రోజు కొనుగోళ్ళు చేసి రైతులకు ఇబ్బంది రాకుండా చూడాలన్నారు. రైతులకు ఏర్పాటు చేస్తున్న త్రాగునీరు, టెంట్ తదితర సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం అదే గ్రామంలో జరుగుతున్న సమగ్ర కుటుంబ సర్వే తీరును



పరిశీలించారు.ఫారం పూర్తి చేయడం పై సూపరవైజర్ లు పూర్తి అవగాహన కల్పించినట్లు ఎన్యుమరేటర్స్ తెలిపారు.కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ వెంకట రమణ, తహసీల్దార్ మోసిన్, ఎంపిడిఓ శ్రీనివాస్, ఎంపిఒ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

### విద్యార్థులకు గుడ్ న్యూస్...

### మొబైల్ టీమ్స్ ద్వారా ఆధార్ కార్డు లోని కరెక్షన్స్...

**అక్షరవిజేత,మర్రిపాడు/నెల్లూరు బ్యూరో :**




విద్యార్థులకు పాఠశాలల్లో ఆటోమేటెడ్ పర్మినెంట్ అకడమిక్ అకౌంట్ రిజిస్ట్రేషన్లలో (అపార్) నమోదు కార్యక్రమం లో ఇబ్బందులు పడుతున్న విద్యార్థులకు ప్రభుత్వం చక్కని అవకాశం కల్పించినట్లు మర్రిపాడు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఒక ప్రకటన లో తెలియజేసారు విద్యార్థుల ఆధార్ కార్డు లో ఉండే తప్పులను సవరించుకోవడానికి మొబైల్ టీమ్స్ ద్వారామండలపరిధిలోని చిలకపాడు,మర్రిపాడు,కదిరినాయుడుపల్లి,,పొంగూరు,నందవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో ఈ నెల 11వతేది నుండి ఆధార్ కార్డు లోని తప్పులు సవరించుకోగలరని విద్యార్థులందరూ ఈ సదవకాశాన్ని నియోగించుకొగలరని తెలియజేసారు.

## టి వై జె ఎఫ్ యూనియన్ సమావేశం..




**అక్షరవిజేత,కంగ్టి :**

నారాయణఖేడ్ పట్టణంలో ఘనంగా నిర్వహించడం జరిగింది టీ వై జెఎఫ్ యూనియన్ తెలంగాణ యూత్ జర్నలిస్ట్ ఫెడరేషన్ నారాయణఖేడ్లో దాదాపుగా 50 మందికి పైగా టీ వై జె ఎఫ్ యూనియన్ లో చేరడం జరిగింది అంతే కాకుండా టీ వై జె ఎఫ్ యూనియన్ అధ్యక్షులు తనుగుల జితేందర్ రావు గారు యూనియన్ సభ్యులందరికీ హెల్త్ కార్డులు ఇళ్లస్థలాలు ప్రతి విషయంలో తన బాధ్యతగా తీసుకొని ప్రభుత్వానికి విన్నవిస్తానని తెలిపారు అలాగే పట్లొల్ల సంజీవరెడ్డి ఎమ్మెల్యే ఈ కార్యక్రమంలో పాల్గొని విలేకరుల పట్ల చిన్నవిలేఖరులు పెద్ద విలేకరులు అని తేడా లేకుండా అందరికీ ఇళ్ల స్థలాలు హెల్త్ కార్డులు మా ప్రభుత్వం నుండి ఇప్పిస్తానని ప్రతి ఒక్క జర్నలిస్టు ఈ ప్రభుత్వంలో సానుకూలంగా సమస్యలన్నీ తీరుస్తామని తెలిపారు అదేవిధంగా డిఎస్పి గారు ఈ కార్యక్రమంలో పాల్గొని జర్నలిస్టులకు టి వై జె ఎఫ్ యూనియన్ కు కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో పట్లోళ్ల సంజీవరెడ్డి ఎమ్మెల్యే గారు డిఎస్పి గారు మరియు టివైజెఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు తనుగుల జితేందర్ రావు గారు మరియు సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు చాపల సత్యం మరియు ఆందోల్ జనరల్ సెక్రెటరీ లోకేష్ పాల్గొన్నారు

## నిరు పేద కుటుంబానికి ఆర్థికసహాయం చక్రధర్ గౌడ్



**అక్షర విజేత నంగునూరు**

సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలోని ఈ రోజు గౌరబోయిన శ్రీనివాస్ అనారోగ్యం తో మృతి చెందిన విషయం తెలుసుకున్న చక్రధర్ గౌడ్ 10,000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని స్థానిక నాయకుల నంగునూర్ మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శివప్రసాద్ గౌడ్ చేతులమీదుగా వారి కుటుంబానికి అందజేశారు ఆ కుటుంబానికి అండగా చక్రధర్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ ఉంటుందని వారికి ధైర్యం చెప్పారు ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గౌరబోయిన సంపత్ కుమార్ , గౌరబోయిన రాజు, చింతల రాజు,చింతల నవీన్, గుండబోయిన సాయిరాం, గౌరబోయిన సతీష్ ముదిరాజ్ సంఘం పెద్దలు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

### మహిళ ఓపెన్ హార్ట్ సర్జరీ

### కోసం రక్తదానం చేసిన యువకులుజి







**అక్షర విజేత మల్యాల కొండగట్టు**

మల్యాల మండలం సర్వాపూర్ గ్రామానికి చెందిన దాసరి లక్ష్మికి కరీంనగర్ లోని వన్ హాస్పిటల్ లో ఓపెన్ హార్ట్ సర్జరీ కోసం బి పాజిటివ్ రక్తం అవసరమవగా మల్యాల మండలనికి చెందిన మన నేస్తం హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ మరియు ఇతర ప్రాంతాలకు చెందిన లవన్,వేణు,భానుక,చందు, రాకేష్,రాజేష్, హనుమంతు యువకులు రక్తదానాన్ని చేశారని లక్ష్మి కుటుంబ సభ్యులు వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## కురుమూర్తి స్వామి సాక్షిగా దేవుడంటే నమ్మకముంది దైవమంటే భక్తి ఉంది..

అక్షర విజేత ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో చీఫ్:

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇదేనా దేవుడంటే నమ్మకం దేవుడంటే భక్తి అంటే ఇదేనా చెప్పులేసుకుని గుడిలోకి పోవడానికి పాలమూరు ప్రాంత ప్రజలు వాళ్ల ఇంటి దేవుడిగా భావించే కురుమూర్తి స్వామిని చెప్పులు వేసుకుని గుళ్లోకి పోయి అపవిత్రం చేసిన ముఖ్యమంత్రి ఎందుకు ముఖ్యమంత్రి దేవుళ్ళ మీద ఒట్టు వేసి నీకు ఆసలు దేవుడని భయం లేదు భక్తి లేదు కాబట్టి చెప్పులు వేసుకుని గుళ్ళోకి పోయారు మళ్ళీ అదే



దేవుళ్ళపై ఓట్లు వేస్తారు ప్రజలని నమ్మించడానికి ఇప్పుడైనా ప్రాంత ప్రజలు మీకు సరైన బుద్ధి చెప్తారు..

## ఏఐఎస్టిఈఏ జాతీయ కార్యవర్గ సభ్యులుగా భూక్య.శోభన్ నాయక్ ఎన్నిక





అక్షర విజేత ఖమ్మం:-

ఇటీవలే హైదరాబాద్ సంఘ కార్యాలయం లో జరిగిన ఆఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం జాతీయ కార్య వర్గ సమావేశం లో ఖమ్మం జిల్లా ఆఖిల భారత గిరిజన ఉద్యోగస్తు ల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య. శోభన్ నాయక్ ఎన్నికయ్యారు . వీరికి ఏఐఎస్టిఈఏ జాతీయ అధ్యక్షులు పి.వి.రమణ , జిల్లా అధ్యక్షులు గరిక.శ్రీనివాస్ , జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు ఆరేం.చంద్రయ్య , జిల్లా ఆడిట్ కన్వీనర్ పుట్టబంతి.బాలస్వామి , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.మంగ్యా నాయక్ ,గౌరవ అధ్యక్షులు డాక్టర్ బి.శంకర్ నాయక్ , జిల్లా మహిళ ఉపాధ్యక్షురాలు మేచర్ల.రాధా సీఐ , జిల్లా నాయకులు ఎన్.శివ కోటి , జె.వీరన్న , పుట్టబంతి.శ్రీనివాస్ , బి.ముత్తయ్య , యం.రఘు , డి.శ్రీనివాస్ , జి.సాంబశివరావు ,పి.నాగేశ్ రావు , యం.నాగప్రసాద్ , ఎ.రాంబాబు , డి.రాములు నాయక్ , రావూరి రాజు , ఎ.రాంబాబు , బి.బాలాజీ , ఎ.ఇసాక్ , బి.దేవా నాయక్ తదితరులు అభినందనలు తెలియజేసినారు .

## తాండూరు పట్టణంలోని పడకేసిన పారిశుధ్యం









-తెలంగాణ రాష్ట్ర న్యాయమూర్తి నరేష్ బీమాపాక రూట్ మ్యాప్ లో శుభ్రత

-తాండూరు మున్సిపల్ అధికారుల పనితీరు

అక్షర విజేత తాండూర్

తాండూర్ పట్టణంలోని పడకేసిన పారిశుధ్యంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆదివారం తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి రూట్ మ్యాప్ లో మాత్రమే మున్సిపల్ అధికార యంత్రాంగం శుభ్రత పాటించడం గమనార్ధం తాండూర్ పట్టణంలోని సరైన శుభ్రత లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలు మున్సిపల్ అధికార యంత్రం లోపించింది. మున్సిపల్ కమిషనర్ మరియు అధికారులు. మున్సిపల్ చైర్ పర్సన్ తాండూరు పట్టణంలో సమస్యపై స్పందించకపోవడం ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతు ఆవేదన వ్యక్తం చేశారు.. పట్టణంలోని మెయిన్ రోడ్డు మార్గంలో డ్రైనేజీ తో దుర్వాసన ఎటు చూసినా చెత్త రోగాలకు నిలయంగా మారుతున్న తాండూర్ పట్టణం గమనించని అధికారులు ప్రజాప్రతినిధులు ఆదివారం రోజు మాత్రం మున్సిపల్ అధికారులు సకాలంలో స్పందించి తెలంగాణ రాష్ట్ర న్యాయమూర్తి వెళ్లే రూట్ మాత్రమే శుభ్రంగా ఉంచడం మున్సిపల్ కమిషనర్ అధికారి గమనార్థం ప్రజాప్రతినిధులను దీనిని సవాలుగా తీసుకొని మున్సిపల్ అధికారులకు సకాలంలో స్పందించేలా చర్యలు తీసుకోవాలని ప్రజల విజ్ఞప్తి చేశారు

## తాజ్ పూర్ లో సర్వేను పరిశీలించిన ఎంపీడీఓ భువనగిరి కలెక్టరేట్



భువనగిరి మండలంలోని తాజ్ పూర్ గ్రామపంచాయతీలో సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ, కులగణన సంబంధించిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను భువనగిరి ఎంపిడిఓ సిహెచ్ శ్రీనివాస్ సర్వేను పరిశీలించారు. ఈ సర్వేలో ఎలాంటి పొరపాట్లు లేకుండా ఇంటి యాజమానుల నుండి వాస్తవమైన సమాచారము సర్వే ఫారంలో ఉన్నటువంటి ప్రశ్నలకు అనుగుణంగా అన్ని వివరాలు జాగ్రత్తగా సేకరించి తప్పులు లేకుండా నమోదు చేయాలని ఎనిమరేటర్లకు సూచించినట్లు తెలిపారు. తాజ్పూర్ గ్రామంలో గ్రామ ప్రజలకు సర్వే యొక్క ఉద్దేశం ,సర్వే ఆవశ్యకత, సర్వే వల్ల వచ్చేటువంటి భవిష్యత్తులో కలిగే ప్రయోజనాలు, పథకాల గురించి ప్రభుత్వం నిర్ణయాలు తీసుకోవడంలో ఈ సర్వే కీలకంగా మారుతుందని, ప్రజలందరూ కూడా ఎలాంటి అపోహలు, అనుమానాలు, తావు లేకుండా సర్వేకు సహకరించి సర్వేను విజయవంతం చేయాలని కోరారు.

## సీఐటీయూ శిక్షణా తరగతుల కోసం విరాళాలు సేకరణ: అర్జున్



అశ్వారావుపేట

ఈ నెల 11,12 తేదీలలో సోమవారం, మంగళవారం రెండు రోజులు పాటు నియోజక వర్గం కేంద్రం అయిన అశ్వారావుపేట నిర్వహించనున్న సీఐటీయూ జిల్లా స్థాయి తరగతులు విజయాన్ని కాంక్షిస్తూ శనివారం అశ్వారావుపేటలో విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అర్జున్ మాట్లాడుతూ.. అసంఘటిత రంగాల శ్రామికుల పట్ల నిబద్ధతతో పనిచేసే సంఘం సీఐటీయూ మాత్రమేనని అన్నారు. ఈ శిక్షణా తరగతుల్లో సుమారు 200 మంది పాల్గొంటారు అని, పలు రంగాల్లో నిపుణులైన మేధావులతో వివిధ అంశాలపై తరగతులు నిర్వహిస్తామని తెలిపారు. ఈ విరాళాలు సేకరణలో వెంకట నర్సమ్మ, ముల్లగిరి గంగరాజు, నిమ్మల మధు, కొప్పుల శ్రీను, గడ్డం వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## కారు ఢీ.. వ్యక్తి మృతి

బెజ్జంకి



కారు ఢీ కొట్టడంతో వ్యక్తి మృతిచెందిన సంఘటన మండల పరిధిలోని గాగీల్లపూర్ గ్రామ శివారులోని రాజీవ్ రహదారిపై ఆదివారం చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. అకేన సత్తయ్య(55) ఒంటరిగా జీవనం సాగిస్తున్నాడు. తన స్వగ్రామానికి బెజ్జంకి క్రాసింగ్ నుండి గాగీల్లపూర్ గ్రామానికి ద్విచక్ర వాహనంపై వెళ్తున్న క్రమంలో హైదరాబాద్ నుండి కరీంనగర్ వైపు వెళ్తున్న కారు ఢీకొట్టడంతో అక్కడిక్కడే మృతి చెందాడు. ఏఎస్ఐ శంకర్ రావు ఘటన స్థలాన్ని సందర్శించి పరిశీలించారు. మృతదేహన్ని సిద్దిపేట ప్రభుత్వాస్పత్రిలోని మార్చురీకి తరలించామని ఏఎస్ఐ తెలిపారు.

## ప్రజలను ఎలా విభజించాలని కేంద్ర పాలకులు ఆలోచిస్తున్నారు : కేరళ సీఎం



హైదరాబాద్ : కేంద్ర ప్రభుత్వ నేతృత్వంలో మైనార్టీలపై దాడులు జరుగుతున్నాయని కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ అన్నారు. చెలక్కరలో ఉప ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రజలను ఎలా విభజించాలని కేంద్ర పాలకులు ఆలోచిస్తున్నారని మండిపడ్డారు. ప్రధాని, హెూంమంత్రి వర్గీయులు ప్రచారం చేస్తూ ప్రజలను రెండుగా విభజించేందుకు ప్రయత్నిస్తున్నారని ముఖ్యమంత్రి అన్నారు. మన సమాజంలో మైనారిటీలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నన్నారని అన్నారు. ప్రపంచంలోని అన్ని దేశాలు మైనారిటీలను రక్షించే వైఖరిని అవలంబిస్తున్నాయని తెలిపారు. కానీ కేంద్ర ప్రభుత్వం మైనారిటీ వ్యతిరేక ధోరణిని అవలంబిస్తోందన్నారు. ఎప్పటి నుంచో బీజేపీ దీనినే కొనసాగిస్తుందని తెలిపారు. ఇది నాగరిక ప్రపంచానికి తగినది కాదని వివిధ దేశాలు అభిప్రాయపడ్డాయని పేర్కొన్నారు. దేశంలోని ఓ వర్గానికి వ్యతిరేకంగా హెూంమంత్రి స్వయంగా మాట్లాడారని అన్నారు. ఒక వర్గంపై మరో వర్గాన్ని రెచ్చగొట్టేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ముఖ్యమంత్రి అన్నారు.

